ప్రజాశక్తి

శనివారం 21 సెప్టెంబర్ 2024 8 పేజీలు


గుంటూరు


పల్నాడు

ఇసుక దొరక్క - పనుల్లేక

ఇబ్బందుల్లో భవన నిర్మాణ కార్మికులు - పాక్షికంగా అందుబాటులో ఆన్‌లైన్ విధానం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

నూతన ఇసుక విధానం అమలులో భాగంగా సిఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల క్రితం విడుదల చేసిన ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా బుకింగ్ పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. కొన్ని చోట్ల పాక్షికంగా బుకింగ్‌లు ప్రారంభించినట్టు అధికార వర్గాలు తెలిపాయి. గత 20 రోజులుగా గుంటూరు,పల్నాడు జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇసుక లభ్యంకాక ఇబ్బంది పడుతున్నారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఇసుక సరఫరా సరిగా లేకపోవడంతో పనులు దొరక్క భవన కార్మికుల ఉపాధికి విఘాతం ఏర్పడింది. గతనెల 31వ తేదీన భారీ వర్షాల వల్ల కృష్ణానదికి వరదలు రావడంతో పల్నాడు జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. అప్పటి నుంచి అదిగో ఇదిగో అంటూ అధికారులు కాలయాపన చేస్తూ ఉన్నారు. వరదలు, భారీ వర్షాల వల్ల దాదాపు వారం పాటు పనులు లేకుండా పోయాయి. ఆ తరువాత కూడా ఇసుక అందుబాటులోకి రాకపోవడం వల్ల భవన నిర్మాణ దారులు తమ పనులను వాయిదా వేసుకుంటున్నారు. దీంతో కార్మికుల ఉపాధికి గండిపడింది.


గుంటూరులోని కంకరగుంట గేటు వద్ద పనీ కోసం నిరీక్షిస్తున్న అడ్డా కూలీలు

గత మూడు వారాలుగా పల్నాడు జిల్లాలో ఇసుక అందుబాటులో లేదు. వరదలకు ముందు కేవలం మాదిపాడు స్టాక్ పాయింట్ ద్వారా ఇసుక తీసుకునేందుకు అవకాశం ఇచ్చారు. తొలుత కొండమోడు, మాదిపాడు రీచ్‌ల నుంచి ఉచిత ఇసుక పేరుతో టన్ను రూ.192 కి నిర్ధారించి కొద్ది రోజులు సరఫరా చేశారు. ఆ తరువాత సరఫరాను మాదిపాడుకు పరిమితం చేశారు. ఈనెల 2 నుంచి మాదిపాడులో ఇసుక ఇస్తామని చెబుతూనే వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారు. చివరిగా ఈనెల 19న ప్రభుత్వం ఆన్‌లైన్ సర్వీసులను ప్రారంభిస్తుందని అప్పటి వరకు ఆగాలని షరతు పెడుతూ వచ్చారు. మాదిపాడు స్టాక్ పాయింట్‌లో ఇసుక ఉన్నా ఇవ్వని పరిస్థితి నెలకొంది. ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్‌పై శనివారం స్పష్టత వస్తుందని అధికార వర్గాలు తెలిపాయి. ఉచిత ఇసుక ఫార్సుగా మారిందని వినియోగదారులు, భవన నిర్మాణ కార్మికులు వాపోతున్నారు.

జిల్లా మొత్తం మీద ఒక రీచ్ ద్వారా మాత్రమే ఇసుక అందిస్తే రవాణా ఛార్జీలు తడిసి మోపెడు అవుతున్నాయి. దీని వల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని అధికార పార్టీ నేతల్లో కూడా అసంతృప్తి వ్యక్తం అవుతోంది. గుంటూరు జిల్లాలో గతనెల 30కి ముందు బుక్ చేసుకుని లోడింగ్ సమయం ఇచ్చిన వారికి ఈనెల 23 వరకు ఇసుక పరిమితంగా అందిస్తున్నారు. ఈనెల 21న 451 వాహనాలు, 22న 360, 23న 440 వాహానాలకు అనుమతి ఇస్తారు. గుంటూరు జిల్లా మొత్తం మీద ఒకే రీచ్ నుంచి ఇసుక పాక్షికంగా అందించడం వల్ల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇసుక తెచ్చుకోవాలంటే రవాణా ఛార్జీలు తడిసి మోపెడవుతున్నాయి. తాళ్లాయపాలెంలో టన్ను కేవలం రూ.250 అని చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఇంటికి చేరే సరికి టన్ను రూ.1200 నుంచి రూ.1600 వరకు పడుతోంది. ఉచిత ఇసుక విధానం వల్ల వినియోగదారులకు పెద్దగా ఉపయోగం లేకుండాపోయిందని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

లైంగిక దాడి కేసుల్లో ముగ్గురికి 20 ఏళ్ల జైలు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

లైంగికదాడి కేసుల్లో ముగ్గురికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టులు తీర్పులిచ్చాయి... మంగళగిరి మండలం, ఆత్మకూరుకు చెందిన యాటగిరి శ్రీనివాసుకు 20 ఏళ్ల జైలు, రూ.10వేలు జరిమాన విధిస్తూ గుంటూరు ఐదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి కె.నీలిమ శుక్రవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం తాడేపల్లి మండలంలోని ఒక గ్రామానికి చెందిన యువతి గుంటూరు నగరంలోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో నర్స్‌గా పనిచేస్తున్నారు. ఆమెకు మందపాడుకు చెందిన జోసఫ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, ప్రేమగా మారి, పెళ్లి చేసుకుందామనే నిర్ణయానికి వచ్చారు. ఆమె 2018 జూన్ 29న డ్యూటీ ముగించుకొని రాత్రి 9 గంటలకు ఊరికి వెళ్లటానికి బస్టాండ్‌కు చేరుకొని జోసఫ్‌కు ఫోన్ చేద్దామని అనుకునే సమయానికి జోసఫ్ అక్కడికి బైక్‌పై వచ్చాడు. ఇద్దరు బైక్‌పై మంగళగిరి నుండి తెనాలి రూట్‌లో వెళుతూ పెదవడ్లపూడి బ్రిడ్జి దాటి, ఆత్మకూరు శివారులో రోడ్డు వద్ద ఆగి మాట్లాడుకుంటూ ఉన్నారు. అదే సమయంలో ఆత్మకూరుకు చెందిన రాసగిరి రాఘవయ్య, యాటగిరి శ్రీనివాస్ ఇద్దరూ మరో బైక్‌పై వచ్చి వారి వద్ద ఆపి ఇద్దర్నీ బలవంతంగా పొలాల్లోకి తీసుకెళ్లారు. జోసఫ్‌ను అక్కడి నుండి తరిమేసి యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డారు. తెల్లవారుజామున రోడ్డుపైన వదిలేసి పరారయ్యారు. ఆమె ఆటోలో ఇంటికి చేరి, జరిగిన సంఘటనను కుటుంబ సభ్యులకు చెప్పగా వారు జిజిహెచ్‌లో చేర్పించారు. బాధితురాలి ఫిర్యాదులో మంగళగిరి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. అప్పటి సిఐ ఎం.సుబ్బారావు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టు విచారణ సమయంలో ముద్దాయి రాసగిరి రాఘవయ్య కోర్టుకు హాజరు కాకపోవటంతో న్యాయస్థానం అతనికి వారెంటు ఇస్తూ, అతన్ని కేసు నుండి సపరేట్ చేసి, రెండో ముద్దాయి శ్రీనివాస్‌పై విచారణ జరిపింది. కేసు శ్రీనివాస్‌పై రుజువు కావటంతో న్యాయమూర్తి పైమేరకు తీర్పు వెలువరించారు. రాఘవయ్యపై కేసు పెండింగ్‌లో ఉంది. ప్రాసిక్యుషన్ తరుపున పల్లపు కృష్ణ వాదించగా సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టటంలో కోర్టు కానిస్టేబుల్ షంషుద్దీన్ చొరవ చూపారు.

మైనర్ బాలికపై లైంగికదాడి కేసులోఏటుకూరు రోడ్డు సుగాలి కాలనీకి చెందిన బాణవతు గోపినాయక్, నెహ్రూ నగర్‌కు చెందిన షేక్.మహమ్మద్ రఫికి 20 ఏళ్ల జైలుశిక్ష విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి కె.నీలిమ శుక్రవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. గోపీనాయక్ గుంటూరులోపి ఒక కాలేజీలో చదువుతున్న మైనర్ బాలికను మాయమాటలతో ఆకర్షించాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఇంట్లో ఎవరూ లేని సమయంలో లైంగిక దాడి చేశాడు. ఆ బాలిక ఇంట్లో ఎవరికి చెప్పకుండా అతని వద్దకు వెళ్లి వివాహం 2లో

ఓపిగ్గా వినండి.. నమ్మకం కలిగించండి

పల్నాడు జిల్లా పోలీసు సిబ్బందికి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి ఆదేశం - 2 లో

వివాదంలో ఖజానా శాఖ అధికారులు

జిల్లా ఖజానా అధికారిపై డిఆర్‌ఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు సబ్ ట్రజరీలో ఉద్యోగి సస్పెన్షన్ జిల్లా ఖజానా శాఖలో అధికారుల మధ్య వివాదానికి దారితీసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్‌కు, జిల్లా ఖజానా అధికారికి మధ్య నెలకొన్న వివాదం ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకునే స్థాయికి వెళ్లింది. జిల్లా ఖాజానా అధికారి రాజగోపాల్ ఇటీవల గుంటూరు ఉప ఖజానా కార్యాలయానికి తనిఖీ వెళ్లారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్ రికార్డుల పరిశీలనను వీడియో తీశారు. దీనిని గమనించిన 2లో


జిల్లా ఖజానా అధికారి రాజగోపాల్‌ను కలిసిన జిల్లా కార్యాలయం ఉద్యోగులు


సమీక్షలో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

3 వారాల్లో ఆధార్‌లు.. నెలలో గ్యాస్..

చెంచుల నివాస ప్రాంతాల్లో మౌలిక వసతులపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో ఏకైక పీవీటీజీ (పర్టికులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్)గా గుర్తింపబడిన చెంచులకు ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమం ద్వారా కనీస వసతులు కల్పించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. ఈ అంశంపై పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్షించారు. 6 మండలాల్లోని 51 ప్రాంతాల్లో జీవిస్తున్న 7235 మంది చెంచులకు ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా 11 రకాల మౌలిక వసతులు అందేలా చూడలన్నారు. చెంచుల నివాస ప్రాంతాల్లో ఇప్పటికే మంజూరైన 608 ఇళ్లు, 29.9 కిలోమీటర్ల రోడ్లు, 19 నివాసాలకు తాగు నీటి సరఫరా, 11 మొబైల్ మెడికల్ యూనిట్లు, 16 హాస్టళ్లు, 18 అంగన్‌వాడీ సెంటర్లు, 782 విద్యుత్ కనెక్షన్లు, 8 మొబైల్ టవర్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. పథకాలు అందించడంలో 2లో

కౌలు, జీవనభృతిపై ఏకరువు

సిఆర్‌డిఎ కార్యాలయంలో గ్రీవెన్స్ డే

ప్రజాశక్తి - తుళ్లూరు

స్థానిక సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీవెన్స్ డే జరిగింది. వివిధ విభాగాల అధికారుల సమక్షంలో జరిగిన గ్రీవెన్స్ డేలో వివిధ గ్రామాల రైతులు, రైతు కూలీలు, అసైన్డ్ రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. అసైన్డ్ భూములకు కౌలు, సామాజిక జీవన భృతి తదితర సమస్యలను అదనపు కమిషనర్ వద్ద ఏకరువు పెట్టారు. సమస్యలను స్థూలంగా తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తామని అదనపు కమిషనర్ చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమైనందున రాజధాని 29 గ్రామాల్లో రైతులు, రైతు కూలీలు ఇతర వర్గాలకు చెందిన వారు తమ సమస్యలను గ్రీవెన్స్ డేలో విన్నవించుకోవాలని అదనపు కమిషనర్ చెప్పారు. ప్రతి శుక్రవారం తుళ్లూరులోని సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.


వినతులు స్వీకరిస్తున్న అధికారులు



జిల్లా వైద్యారోగ్య శాఖాధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆశాలు

దీర్ఘకాలంగా సమస్యలు.. పరిష్కరించాలని విన్నవించిన ఆశాలు..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా వైద్యారోగ్య శాఖాధికారికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఏ పని చేయాలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, ఆ ప్రకారమే పనులు చేయించాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారం కావాల్సిన ఆశా కార్యకర్తలు సమస్యలు అనేకం ఉన్నాయని, ఇదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల పనులపై అనేక జీవోలు, సర్క్యులర్లు ఇచ్చిందని, వీటి అమలు పల్నాడు జిల్లాలో సక్రమంగా జరగడం లేదని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గౌరవ వేతనంతో పని చేస్తున్న ఆశాలకు ఇతర సంబంధం లేని పనులు అప్పగించి వాటిని చేయాలంటూ ఒత్తిడి చేయడం, వేధించడం, ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సాధారణమైందన్నారు. వీటికి పరిష్కారం చూపి పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు సబ్ సెంటర్లలో, సచివాలయాలు, హెల్త్ సెంటర్లలో ఉండాలని ఒత్తిడి చేయడాన్ని నివారించాలన్నారు. ఆస్పత్రులకు కాన్పులకు వెళ్లే సమయంలో ఎఎన్ఎంలు రాకుండా ఆశా కార్యకర్తలను పంపిస్తున్నారని, సబ్ సెంటర్లో, పీహెచ్సీల్లో ఓపీ రాసే పని అప్పగిస్తున్నారన్నారని, కొన్ని ప్రాంతాల్లో పరిసరాలు శుభ్రం చేయిస్తున్నారని, 104 క్యాంప్ సందర్భంగా పరీక్షలు, ఇంజెక్షన్, మందులిచ్చే పనులు ఆపాలని కోరారు. ఆశా వర్కర్లు అందరికీ కొత్త సెల్ ఫోన్లు ఇవ్వాలని, రీఛార్జి ప్రభుత్వ చేయించాలని అన్నారు. ఎల్ఇపి సర్వేల పారితోషికం ఇవ్వాలన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని, అనారోగ్యానికి గురైై ఆశా వర్కర్లను అనుమతి లేకపోయినా సెలవు ఇవ్వాలన్నారు. ఎఎన్ఎంలు చెప్పిన పని చేయకపోతే బిల్లులు వేయడం లేదని, గర్భిణులు హాస్పిటల్లో చేర్చిన తరువాత డెలివరీ సమయంలో అక్కడే ఉండాలనడం సరికాదన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ప్రజా కళా మండలి రాష్ట్ర కోశాధికారి ఉన్నవ నాగేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రజా కళామండలి రాష్ట్ర కోశాధికారి ఉన్నవ నాగేశ్వరరావు (55) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. మూడ్రోజుల క్రితం గుండెపోటుకు గురైన ఆయన్ను కుటుంబ సభ్యులు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం ఉదయం మృతి నాగేశ్వరరావు. ఆయకు భార్య, కుమార్తె ఉన్నారు. భౌతికకాకాన్ని సత్తెనపల్లిలోని ఆయన నివాసం వద్ద ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. వీరిలో ప్రజా కళా మండలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కోటి, జాన్, తెలంగాణ పౌర హక్కుల సంఘం గడ్డం లక్ష్మి, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, పిడిఎం రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వరరావు, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్కుమార్, రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, న్యాయవాదులు చిట్టా విజయభాస్కర్రెడ్డి, ఎల్లారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్, నాయకులు ఎ.వీరబ్రహ్మం ఉన్నారు. అంత్యక్రియలు శనివారం శాస్త్రినగర్లో నిర్వహిస్తామని కుటుంబీకులు తెలిపారు.

ఓపిగ్గా వినండి.. నమ్మకం కలిగించండి

పల్నాడు జిల్లా పోలీసు సిబ్బందికి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి ఆదేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వివాదాలను అరికట్టి ప్రశాంత వాతావరణం నెలకొల్పేలా పోలీసు శాఖ కృషి చేయాలని పల్నాడు జిల్లా పోలీసులను గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి ఆదేశించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె.శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం ఐజి సమీక్షించారు. పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలని, స్టేషన్కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలని, వారి సమస్యలను ఓపిగ్గా విని న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని చెప్పారు. మహిళలు, బాలికలు, చిన్నారుల ఫిర్యాదులపై సత్వరం స్పందించాలని, వారికి సంబంధించిన కేసుల విచారణ సమయంలో తప్పనిసరిగా మహిళా పోలీస్ అధికారి ఉండాలని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ గ్రీవెన్స్కు వచ్చే ఫిర్యాదుపై నిర్దిష్ట సమయంలోగా చర్యలు చేపట్టి, పోర్టల్లో డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలన్నారు. పోక్సో కేసులు, మహిళలపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చోరీ, మిస్సింగ్ కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, వేగ నియంత్రకాలు, ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని కట్టడి చేస్తే నేరాలు అదుపులోకి వస్తాయన్నారు. దిశ కాల్స్, 112, 100 ఎమర్జెన్సీ కాల్స్ వచ్చిన సమయం, సంఘటన స్థలానికి చేరుకున్న సమయాన్ని పరిగణలోకి తీసుకొని నిర్లక్ష్యంగా స్పందించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా కేసుల్లో బైండోవర్ అయిన వారు మళ్లీ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విచారణ దశలో ఉన్న కేసులను వేగవంతంగా దర్యాప్తుచేసి కోర్టులో ఛార్జిషీట్ వేయాలన్నారు. సమీక్షలో ఎఎస్పిలు సంతోష్, డి.రామచంద్ర రాజు, లక్ష్మిపతి, డీఎస్పీలు నాగేశ్వరరావు, హనుమంత రావు, ఆర్ఐలు, సిఐలు, ఎస్ఐలు, డిపిఒలు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న ఐజి, పక్కన పల్నాడు ఎస్పీ

కేసుల్లో ప్రతిభ చూపిని సిబ్బందికి రివార్డులు

ఇదిలా ఉండగా ఇటీవల పలు కేసుల విచారణలో పురోగతి సాధించడంలో ప్రతిభ చూపిన పోలీసు సిబ్బందికి రివార్డులను అందజేశారు. రివార్డులు అందుకున్న వారిలో సత్తెనపల్లి పట్టణ సిఐ బి.బ్రహ్మయ్య, అమరావతి సిఐ ఎం.శ్రీనివాసరావు, చిలకలూరిపేట రూరల్, పట్టణ సిఐలు బి.సుబ్బనాయుడు, పి.రమేష్, పిడుగురాళ్ల సిఐ ఎస్.వెంకటరావు, మాచర్ల పట్టణ సిఐ పి.ప్రభాకర్, దాచేపల్లి సిఐ జి.వెంకటరావు, కారంపూడి సిఐ టి.వి.శ్రీనివాసరావు, ఎఫ్పిబి సిఐడి సిఐ షేక్ అబ్దుల్ రహేమాన్, యడ్లపాడు ఎస్ఐ వి.బాలకృష్ణ, క్రోసూరు ఎస్ఐ ఎన్.నాగేంద్రరావు, దుర్గి ఎస్ఐ ఎల్.సుదీర్, సత్తెనపల్లి పట్టణ ఎస్ఐ ఎం.సంధ్యారాణి, ఎఫ్పిబి సిఐడి ఎఎస్ఐ పి.సురేంద్రబాబు ఉన్నారు.

ఆరోపణ వెనక భారీ రాజకీయ కుట్ర : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తిరుపతి లడ్డుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపణలు భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం వైసిపి కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుమల లడ్డు ప్రసాదంపై ఏ భక్తుడికీ ఎటువంటి వాసన కానీ, రుచిలో తేడా గానీ, లడ్డుపై ఎటువంటి అనుమానం ఎవరికి రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన 45 రోజుల తర్వాత నెయ్యిలో నమూనాలు సేకరించి వైసిపిని తప్పు పట్టడం తగదన్నారు. ముఖ్యమంత్రి జంతువుల కొవ్వు, చేప నూనె వంటి అపవిత్ర కారకాలు కలిపినట్లు తేలిందని చెబుతున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియమించిన ఈఓ శ్యామలరావు, టిటిడి అధికారిణి సైతం ఈ నెయ్యిలో వనస్పతి కలిసిందేమోనని చెప్పారని టిటిడి అధికారిణి తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రతి రోజు 2 ట్యాంకర్ల నెయ్యి వస్తుందని, శాంపిల్స్ పరీక్ష చేసిన అనంతరం అవి బాగా ఉన్నాయని రిపోర్టు వస్తేనే ఆ ట్యాంకర్లను దిగుమతి చేసుకుంటామని తెలిపారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారుల నివేదిక పక్కనపెట్టి కేవలం రాజకీయ కోణంలో వైసిపిపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఆరోపణలపై వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి స్పందించి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని సవాలు విసిరారని లడ్డు ప్రసాదంలో ముఖ్యమంత్రి తప్పుగా మాట్లాడారా నిజంగా తప్పు జరిగిందా వెంటనే తేల్చాలన్నారు. రాజధాని మునిగిందని ఎవరైనా స్టేట్మెంట్ ఇస్తే వారి నోటికి తాళం వేస్తానని ,కేసులు పెడతామని అంటున్నారని ,మరి రాజధాని నిర్మాణానికి అమరావతి అనుకూలంగా లేదని వరల్డ్ బ్యాంక్ వారు చెప్పారని, ఆ విషయం మంత్రి నారాయణ స్వయంగా చెప్పారని గుర్తు చేశారు.

చెస్ పోటీలలో విజేతగా శ్రీకాంత్

ప్రజాశక్తి - పెదకూరపాడు : పెదకూరపాడు మండల స్థాయి చెస్ పోటీలలో గారపాడు గ్రామానికి చెందిన ఎం.శ్రీకాంత్ విజేతగా నిలిచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గారపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆ విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, చైర్మన్ అభినందించారు. నియోజకవర్గ స్థాయిలోనూ విజేతగా నిలవాలని ఆకాంక్షించారు.

మొక్కలు నాటిన అధికారులు

ప్రజాశక్తి - కారంపూడి : మండలంలోని పేటసన్నీగండ్లలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా డ్వామ పిడి జోసెఫ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్రెడ్డి శుక్రవారం మొక్కలను నాటారు. చింతపల్లి, ఒప్పిచర్ల గ్రామాల్లో ఐఓపిఆర్డి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. గాదవారిపల్లె గ్రామంలో స్థానిక పాఠశాల విద్యార్థులచే స్వచ్ఛభారత్ మీద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

లైంగిక దాడి కేసుల్లో ముగ్గురికి 20 ఏళ్ల జైలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలని బయలుదేరి నల్లచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్దకు వచ్చి, కాయిన్ బాక్స్ నుండి గోపినాయక్కు ఫోన్ చేయగా అతను స్పందించలేదు. ఆ బాలిక ఏడుస్తూ అక్కడి నిలబడి ఉండగా, నెహ్రూ నగర్కు చెందిన షేక్.మహమ్మద్ రఫి తన ఆటోను ఆపి, బాలిక వివరాలు తెలుసుకున్నాడు. తనను రమేష్ హాస్పిటల్ వద్ద వదిలిపెట్టాలని బాలిక ఆటో ఎక్కారు. మహమ్మద్ రఫిని బాలిక సెల్ఫోన్ అడిగింది. ఫోన్ లేదని చెప్పిన రఫీ బాలికను ఆటోలో నెహ్రూ నగర్లో అతని ఇంటికి తీసుకెళ్లి, రూమ్లో బంధించి 2018 జూన్ 22న లైంగిక దాడికి పాల్పడ్డాడు. అక్కడి నుండి బాలిక తప్పించుకొని కాయిన్ బాక్స్ నుండి తల్లిదండ్రులకు ఫోన్ చేసి, జరిగిన సంఘాన్ని ఆశ్రయించారు. వారు ఆ బాలిను తీసుకెళ్లి లాలాపేట పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి, డిఎస్పి కె.శ్రీనివాసులు కేసు దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ముద్దాయిలపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి పైమేర తీర్పు వెలువరిస్తూ ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున జరిమాన విధించారు. ఈ మొత్తాన్ని బాధితురాలికి ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి కె.శ్యామల వాదించారు. కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టటంలో అప్పటి లాలాపేట కోర్టు కానిస్టేబుల్ పరిశ శ్రీనివాసరావు చొరవ చూపారు.

3 వారాల్లో ఆధార్లు.. నెలలో గ్యాస్..

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు లేకుండా గుర్తింపు కార్డులు అందించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. వారంలోగా అందరికీ జనన ధ్రువీకరణ సర్టిఫికెట్లు, మూడు వారాల్లోగా ఆధార్ కార్డులు -ఆయుష్మాన్ కార్డులు, నెల రోజుల్లోగా ఇంటింటికీ గ్యాసు కనెక్షన్ అందించాలన్నారు. గతంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేసిన విజ్ఞప్తి మేరకు చిలకలూరిపేట, బొల్లాపల్లి మండలాల్లో ఇప్పటి వరకూ రికార్డులకెక్కని చెంచులను గుర్తించేందుకు సర్వే చేపట్టి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్షలో శ్రీశైలం ఐటిడిఎ ఏపీవో సురేశ్, గురజాల ఆర్డీవో రమణాకాంత్రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ శివలింగం, ఆర్డబ్ల్యూఎస్ డిఇ ఏడుకొండలు, ఆర్-బి ఎస్ఇ రాజానాయక్, డీఎంహెచ్ఓ రవి, నరసరావుపేట డీఎల్డీవో వెంకట్రెడ్డి, గురజాల డీఎల్డీవో గబ్రునాయక్, డీఈవో వెంకటేశ్వర్లు, ఎంపిడివోలు పాల్గొన్నారు.

వివాదంలో ఖజానా శాఖ అధికారులు

(మొదటి పేజీ తరువాయి)

రాజగోపాల్ అతని మొబైల్ తీసుకుని తర్వాత అతన్ని సస్పెండ్ చేశారు. దీనిపై ఉద్యోగ సంఘాలు మండిపడ్డాయి. గవర్నమెంట్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ, ఎమ్మెల్యే నశీర్ అహ్మద్ జిల్లా ఖాజానా శాఖ అధికారికి ఫోన్ చేసి సస్పెన్షన్పై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉమర్ను సస్పెండ్ చేయడం అన్యాయని యూనియన్ జిల్లా అధ్యక్షులు చాంద్బాషా కూడా జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లారు. తన నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా అధ్యక్షులు చాంద్బాషా కార్యకలాపాలు చేస్తున్నారని ఆగ్రహించిన రాజగోపాల్ ఎపి ట్రజరీ గెజిటెడ్ అసోసియేషన్ అద్యక్షుని హోదాలో శుక్రవారం కొంత మంది మీడియా ప్రతినిధులను పిలిచి పలువురు మహిళా ఉద్యోగులతో చాంద్బాషాకు వ్యతిరేకంగా మాట్లాడించారు. రాజగోపాల్ తీరుపై వెంటనే చాంద్బాషా గ్రూపు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తూ ఫిర్యాదును జిల్లా రెవెన్యూ అధికారికి అందచేశారు. చాంద్బాషాపై బి.రాజగోపాల్రావు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ గత నెలలో 20 రోజుల క్రితం జిల్లాలో ఖజానా కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులను ఉసిగొల్పి డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్కు పంపించి చాంద్బాషపైన ఫిర్యాదు చేయించారన్నారు. గుంటూరు ఉపఖజానా కార్యాలయంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి మెమోలు అందజేసి అలాగే అక్కడున్న ఉద్యోగిని సస్పెండ్ చేశారని, ఈ విషయాన్ని చాంద్బాషా వెళ్లి అడిగినందుకు నువ్వు మాట్లాడటానికి ఏ హక్కు ఉందని ప్రశ్నించాడన్నారు. ఉద్యోగులందర్నీ తనవైపు తిప్పుకొని చాంద్బాషాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, సిఎఒకు చెప్పి నీ సంగతి తేలుస్తాను అని బెదిరిస్తున్నారని తెలిపారు. చాంద్బాషాపై పలువురు ఉద్యోగులు తనకు ఫిర్యాదు చేశారని ఈ ఫిర్యాదును తాను జిల్లా కలెక్టర్కు, ఖాజానా శాఖ డైరెక్టర్కు పంపుతానని రాజగోపాల్ తెలిపారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో ఎపిజిఇఎ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ బాష, కార్యదర్శి శివారెడ్డి, కరిముల్లాషాఖాదిరి, మహిళా విభాగం అధ్యక్షులు హేమలత, పద్మజ ఉన్నారు.



డిఆర్ఒకు వినతిపత్రం ఇస్తున్న ఎపిజిఇఎ నాయకులు

పెదవడ్లపూడిలో నకిలీ వైద్యునిపై చర్యలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పెదవడ్లపూడిలో నకిలీ వైద్యుడు నిర్వహిస్తున్న విజయ క్లినిక్ ను అధికారులు శుక్రవారం మూసేశారు. విజయ క్లినిక్ పేరుతో వైద్యశాలను నిర్వహిస్తుండగా డాక్టర్ విజయమోహన్ పేరుతో కుమార్ బాబు అనే అతను ఎలాంటి లైసెన్స్ లేకుండా, ఎలాంటి అనుభవం లేకుండా వైద్యం చేస్తున్నాడు. లైసెన్స్ లేని వైద్యశాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందడంతో డిఎం హెచ్ ఓ విజయలక్ష్మి ఆదేశాల మేరకు స్థానిక మెడికల్ ఆఫీసర్ సతీష్ విచారించి క్లినిక్‌ను మూయించినట్లు తెలిపారు. సతీష్ మాట్లాడుతూ విజయ క్లినిక్ డాక్టర్ విజయమోహన్ వైద్యం అందించడం లేదని ఎలాంటి లైసెన్స్ లేని కుమార్ బాబు వైద్యం నిర్వహిస్తుండడంతో డి ఎం అండ్ హెచ్ ఓ అదేశాల మేరకు మూసివేసినట్లు తెలిపారు. డిఎంహెచ్ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ విజయక్లినిక్ ను విచారించి డాక్టర్ విజయమోహన్ తో పాటు నకిలీ వైద్యుడు కుమారబాబు పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. పలు మెడికల్ షాపుల్లో వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, వీరిపైన విచారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సైనేడ్ హత్యల నిందితులపై మరో కేసు నమోదు

ప్రజాశక్తి - తెనాలి

అప్పు తీసుకోవడం, తిరిగి ఇవ్వాలని కోరితే వారిని సైనైడ్ తో హతమార్చటం.. ఇలా వరుసగా మూడు హత్యలు పోలీసుల దర్యాప్తులో ఇటీవల వెలుగు చూసిన సంగతి తెలిసిందే. అయితే అదే నిందితులపై మరో హత్య కేసు పోలీసులు నమోదు చేశారు. పట్టణ త్రీ టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక ఎడ్ల లింగయ్య కాలనీకి చెందిన గుమ్మడి నాగమ్మ (65) గతేడాది సెప్టెంబర్ లో మతి చెందింది. ఆమె మతిలో కూడా సైనైడ్ హత్యల కేసులో నిందితులైన వెంకటేశ్వరమ్మ, రమణమ్మ, రజని పాత్ర ఉన్నట్లు మతురాలి కుమారుడు శ్రీనివాస్ త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. పై తెలిపిన నిందితులకు నాగమ్మ కూడా రూ 22 వేలు అప్పుగా ఇచ్చిందని, అయితే ఆమెది సహజ మరణంగా భావించామని, తాజాగా హత్యల ఘటన వెలుగు చూసిన నేపథ్యంలో నాగమ్మ మతి వెనుక కూడా నిందితుల హస్తం ఉన్నట్లు అనుమానిస్తూ శ్రీనివాస్ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.



గుర్తుతెలియని ఇద్దరు ఆత్మహత్యాయత్నాం

మహిళ మృతి, మరొకరికి వైద్యశాలలో చికిత్స

ప్రజశక్తి - చేబ్రోలు : గుర్తు తెలియని స్త్రీ, పురుషులు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన మండలంలోని నారాకోడూరు పొలాల్లో చోటు చేసుకుంది. ఈ సంఘటనలో మహిళ మృతి చెందగా, అపస్మారక స్థితిలో ఉన్న మగ మనిషిని వైద్యశాలలో చేర్పించారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నారాకోడూరు గ్రామ శివారులో ఆల్ఫా హోటల్ వెనుక సంఘటన స్థలంలో మహిళ (40), పురుషుడు (50) పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. మహిళ మృతి చెందిందని, పురుషుడు అపస్మారక స్థితిలో ఉన్నాడని అతన్ని వైద్యశాలకు తరలించామని తెలిపారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు జిజిహెచ్ కి తరలించామని, వైద్యులు వైద్యం అందిస్తున్నారని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. గ్రామ రెవెన్యూ అధికారి ఇచ్చిన రిపోర్ట్ పై చేబ్రోలు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయటం జరిగిందని అన్నారు. వీరి గురించి ఎవరికైనా తెలిస్తే చేబ్రోలు ఎస్ ఐ డి .వెంకట కృష్ణ సెల్ నెం.86888 31384 కి ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని కోరారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బేకరీ దగ్ధం

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బేకరీ షాపు దగ్ధమైన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్ లో శుక్రవారం చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం విజయ పురిసౌత్ లోని సి టైపులో నివాసం ఉంటున్న పెద్దవరపు సైదులు స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో స్వీట్ షాపు నిర్వహిస్తు న్నాడు. శుక్రవారం ఉదయం 4 గంటలకు బేకరీ షాపుకు మంటలు వ్యాపించగా స్థానికులు షాపు యజమాని సైదులుకు సమాచారం అందించారు. అనంతరం ఫైర్ ఇంజిన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే షాపు మొత్తం దగ్ధమైంది. షాపు లోని ఫ్రిడ్జ్, ఫర్నీచర్ తోపాటు సరుకు మొత్తం తగులబడటంతో సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లిందని షాపు యజమాని సైదులు తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE IX ADDL. CHIEF JUDGE- CUM-MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CITY CIVIL COURTS, AT HYDERABAD
M.V.O.P.NO.2208 OF 2022

Between:
Smt. P.Mariyamma & 2 others ...Petitioners
And
Sri G.Sarath Chandra & 2 others ...Respondents

To
R1
Sri G. Sarath Chandra S/o. Parisudda Rao, Aged: 34, Occ: Driver of vehicle Auto bearing No. AP 39 V 2175, R/o. H.No. 9-75/A, Harijanavada, Narasayapalem, Bapatla, Guntur Dist., Andhra Pradesh - 522 113

NOTICE

Take Notice that the above claimants filed above OP for compensation against you. The case is posted to 30-09-2024 for your appearance. Hence appear before the above said Court on 30-09-2024 at 10.30 am or else the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
C.S. Choudary, M.A., B.L..
Advocate
H.No. 13-6-439/1/A/29, Balaji Nagar, Gudimalkapur, Hyderabad - 500 006, Telangana State.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION): ADDANKI
OS NO. 123/2012

Between:
Gunti Kotamma (Died) and 2 others ....Plaintiffs
AND
Gunti Adeiah (Died) and others ... Defendants

To,
D25: Perumalla Pedda Kotesh, S/o Ramaiah, R/o Komatinenivari palem Village, Chilakaluripeta mandal, Palnadu Dist.
D 27: Perumalla Kotiramaiah S/o Kotesh, R/o Gurijepalli Village, Santhamaguluru Mandal, Baptla Dist.
D 29: Darla Chinna Narasu W/o Ananada Rao, R/o Gurijepalli Village, Santhamaguluru Mandal, Baptla Dist.
D 30: Sikhinam Sridevi, W/o Chinna, R/o Upplapadu Village, Narasaraopet Mandal, Palandu Dist.
D31: Sikhinam Surramma W/o Venkata Koti, R/o Upplapadu Village, Narasaraopet Mandal, Palandu Dist.
D33: Vemu Chinnammaih W/o Yesupadam R/o Ravipadu Village, Narasaraopet Mandal, Palnadu Dist.
D 34: Nuthalapati Venkata Ratnam, W/o Koteswara Rao, R/o Gurijepalli Village, Santhamaguluru Mandal, Baptla Dist.
D35: Patteti Prabhudas S/o Suraiah, R/o Bobbepalli Village, Martur Mandal, Baptla Dist.
D36: Patteti Devunidaya S/o Suraiah, R/o Bobbepalli Village, Martur Mandal, Baptla Dist.
D 40: Patteti Pujitha D/o Suraiah, R/o Gurijepalli Village, Santhamaguluru Mandal, Baptla Dist.

సదరు పై నెంబరు దావాలోని ప్రతివాదులైన మీకు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి వద్ద నుండి అనేక పర్యాయాలు నోటీసులు పంపించినను తీసుకొనక వాదిని నష్టపరిచే దురుద్ధేశ్యంతో ఉద్ధేశ్యపూర్వకముగా నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసు నిమిత్తం తెలియజేయుటకు గాను ప్రత్యాన్మాయంగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయుటకు శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసినారు. ది. 14-10-2024వ తేదిన ఉ.10.30 ని॥ లకు మీరు స్వయంగా గాని, మీ లాయర్ గారి ద్వారా గాని పైన తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలను తెలియపర్చుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది.: 14-10-2024

దార్ల బుజ్జిబాబు,
రాగిడి వరప్రసాద్,
ఎం.ప్రకాష్, న్యాయవాదులు,
నరసరావుపేట,పల్నాడు జిల్లా.

మహారాజ శ్రీ నరసరావుపేట XIII వ అదనపు జిల్లా న్యాయస్థానం కోర్టు, నరసరావుపేట.
MVOP NO.2/2017

Between..
షేక్ సైదా ..... పిటిషనర్
AND
కుందనపల్లి ఫణి కుమార్ మరియు ఇతరులు. .... రెస్పాండెంట్లు

పై కోర్టు నందు షేక్ సైదా MVOP దాఖలు చేసుకుని ఉన్నారు. సదరు కోర్టు వారి ద్వారా రెస్పాండెంట్ అయిన (R6) తాటి ఆదాము అను మీకు శ్రీయుత కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినను నీకు ముట్టనందున సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియ పరచడమైనది. కనుక మీరు సదరు వాయిదా తేదీ 16-10-2024 న ఉదయం 10:30 ని.లకు శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోని ఎడల ఎక్స్ పార్టీ చేసి మీకు పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో
వాయిదా తేదీ. 16-10-2024

R6) తాటి ఆదాము(36) S/o పీటర్ పాల్, (మాల), పాతూరు శివాలయం రోడ్డు, పెదకాకాని గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా. AP.

ఇట్లు.
పిటిషనర్ తరపు న్యాయవాది.
P.CHAKRAPANI, BCOM.,LLB
ADVOCATE,KBR COMPLEX,
Shop No.64, NARASARAOPET,
PALNADU DIST. Cell.NO. 9885644203

మహారాజశ్రీ ప్రధాన సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు : నరసరావుపేట.
ఎ.ఎస్. నెం. 232/2024

బిట్వీన్ :
యేకుల బాలస్వామి .... అప్పెలెంట్
వర్సెస్
1) గ్రామ రాజక జనసేవ సంఘం, వినుకొండ రి.బై. కంచర్ల వెంకటేశ్వర్లు, మరియు 4 ఇతరులు .... రెస్పాండెంట్స్

మా క్లయింట్ యేకుల బాలస్వామి తండ్రి : లేటు మారియన్న, పై కోర్టులో ఎ.ఎస్. నెం. 232/2024 దాఖలు చేయగా, రెస్పాండెంట్స్ నెం.2 & 3 లకు చాలాసార్లు బత్తా కట్టిన, మీకు సర్వ్ కాలేనందున శ్రీ కోర్టువారు మీకు అనగా రెస్పాండెంట్స్ 2 & 3లకు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. వాయిదా **23-10-2024** కావున పై కోర్టులో తేది : 23-10-2024 ఉదయం 10-30 గం.లకు స్వయంగా గాని లేదా మీ తరఫున లాయర్ గారి ద్వారా ఆక్షేపణలు తెలుసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

R2 : Potluri Guravaiah @ Chinna S/o. Lakshamaiah, Hindu, aged about 58 years, Washerman, R/o. Behind Government Hospital, Vinukonda town, Mandal and JCIC, Palnadu District,
R3 : Paladugu Adeiah, S/o. Pitchaiah, Hindu, aged about 75years, Washerman, R/o. Behind Government Hospital, Vinu konda town, Mandal and JCJC, Palnadu District,

వాయిదాతేది : 23-10-2024
నరసరావుపేట
ది.21-9-2024

ఇట్లు
యం.ఆరోగ్యం చౌదరి,
యం.శ్రీనివాసరావు,
కె.వి.సుబ్రమణ్యం,
అడ్వకేట్స్,
డోర్ నెం. 11-19-69/2, రామిరెడ్డిపేట,
నరసరావుపేట, పల్నాడుజిల్లా.
సెల్ నెం : 9866505755.

IN THE COURT OF THE IXTH ADDL DISTRICTJUDGE KRISHNA; MACHILIPATNAM
M.V.O.P. 50 OF 2022

Between:
మాదిరెడ్డి కృష్ణ ప్రియాంక .....పిటిషనర్
అండ్
ప్రత్తిపాటి బాల కృష్ణ మరియు2 ఇతరులు ....రెస్పాండెంట్స్

2nd రెస్పాండెంట్ :
తాళ్లూరి మరియమ్మ W/o. పెద్ద మస్తాన్, హిందూ, వయస్సు 45 సం లు, డో.నెం 1-105, ,మెరికపూడి గ్రామం, ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా, కారు ఓనరు (గూడ్స్ క్యారేజీ) నెం ; AP 39W3049

పై నంబరు OP లో 2nd రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు సమన్లు పంపినను మీరు తీసుకోకుండా మీరు ఉద్దేశ్య పూర్వకంగా తిప్పివేయుచున్నారు. ఇందుమూలముగా శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులపై తెలియజేయునది ఏమనగా పై నంబరు OP లో వాయిదా ది 25-09-2024 న ఉన్నందున సదరు తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గం లకు మీరు స్వయముగా గాని మీ వకీలు ద్వారా గాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల శ్రీ కోర్టువారి ఎదుట తెలియజేసు కోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమయినది.

వాయిదా
Dt 19-09-2024.

ఇట్లు
K.Sai Sudarshan
Advocate
Machilipatnam.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 147/2023

Between
ఆళ్ళ వెంకటేశ్వర్లు ... వాది
Vs
షేక్ ఖాజా ... ప్రతివాది

To,
షేక్ ఖాజా, S/o ఖాదర్‌బాషా
R/o డోర్ నెంబరు 14-287
సుధవారిపాలెం, చిలకలూరిపేట టౌన్
పల్నాడు జిల్లా

పై నెంబరు గల దావానువాది, ప్రతివాదిపై ప్రాంసరీ నోటు రొక్కమును వసూలు నిమిత్తం దాఖలు చేయగ సదరు దావాలో మీకు కోర్టు ద్వారా ఎన్ని సార్లు సమనులు పంపిననూ తీసుకోనక కాలాయాపన చేస్తున్నందున శ్రీయుత కోర్టు వారు మీకు దావా సమను జారీ చేయు నిమిత్తం 03-10-2024వ తేదికి వాయిదా వేసి యీ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు యిచ్చియున్నారు. కావున మీరు పై తెల్పిన వాయిదా తేదీన ఉదయం 10.30ని.లకు పై తెలిపిన కోర్టులో స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేని యెడల మీ పరోక్షమున పై కేసును విచారించి తీర్మానించబడునని తెలుసుకొనేది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి
తేది: 20-09-2024

పంచాగ్నుల రమేష్
అడ్వకేట్,
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ : 9948788290

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఐ.ఎ. 806/2023
ఇన్
ఓ.ఎస్. 648/2023

బలుసుపాటి తిరుమలరావు మరియు 4 ఇతరులు .... పిటీషనర్లు/వాదులు
వర్సెస్
బలుసుపాటి జయరావు మరియు 5 ఇతరులు ..... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు, ఆర్-1,
బలుసుపాటి జయరావు,
తండ్రి: తిరుమలయ్య అలియాస్ నంబర్ తిరుమలయ్య, ఇంటి నెం: 8-25-44,
ఎన్‌టిఆర్ నగర్, 1వ లైన్,
గుంటూరు టౌన్ మరియు జిల్లా.

పై నెంబరు దావాను పిటీషనర్లు/వాదులు, రెస్పాండెంట్లు/ ప్రతివాదులు అయిన మీ పైన భాగపరిష్కారం నిమిత్తం దావాను దాఖలు చేసి ఉన్నారు. ఈ దావా నందు ఐ.ఎ. 806/2023 నెంబరున దావా షెడ్యూలు భూమిని ఇతరులకు అమ్మకుండా ఉండులాగు పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. ఈ ఐ.ఎ. నందు మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసు కొనకుండా కాలాయాపన చేసియున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా ఐ.ఎ. నోటీసులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల వాయిదా 04-10-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్ష మందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 04-10-2024

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.ఎస్. 648/2023

బలుసుపాటి తిరుమలరావు మరియు 4 ఇతరులు ...... వాదులు
వర్సెస్
బలుసుపాటి జయరావు మరియు 5 ఇతరులు ..... ప్రతివాదులు

టు, డి-1,
బలుసుపాటి జయరావు,
తండ్రి: తిరుమలయ్య అలియాస్ నంబర్ తిరులమయ్య, ఇంటి నెం: 8-25-44,
ఎన్‌టిఆర్ నగర్, 1వ లైన్
గుంటూరు టౌన్ మరియు జిల్లా.

పై నెంబరు దావాను వాదులు ప్రతివాదులు అయిన మీ పైన భాగ పరిష్కారం కొరకు దావా దాఖలు చేసి ఉన్నారు. ఈ దావా నందు కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేసియున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమను జారీ చేయమని ఆర్డర్ వేసి యున్నారు. కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా 04-10-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడ మైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 04-10-2024

ఆర్.వి.నాగేశ్వరశాస్త్రి
అడ్వకేట్, మార్కాపురం.

నష్ట అంచనాలు మళ్లీ వేయాలి

మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఇటీవల భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతుల్ని వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఎకరానికి రూ.15-20 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారని, ఆ పైర్లు నీట మునగడంతో తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. బాధితులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా అమలు చేయాలని కోరారు. నష్టం అంచనాలు సరిగా లేవని, మరోసారి అంచనాలు రూపొందించాలని శంకరరావు డిమాండ్ చేశారు.



మండల స్థాయి క్రీడా పోటీలకు 200మందికి పైగా విద్యార్థులు హాజరు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల స్థాయి క్రీడా పోటీలు స్థానిక జెడ్‌పి పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాల్లో క్రీడాకారులను ఎంపిక చేశారు. ప్రారంభ సమావేశానికి హెచ్‌ఎం భారతీ దేవి అధ్యక్షత వహించగా ఎంఇఒ నాగరత్నం మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. పోటీల్లో మండలంలోని అన్ని పాఠశాలల నుండి 200 మందికి పైగా విద్యార్థులు పోటీ పడ్డారు. మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కె.మధుబాబు, పిఇటిలు పాల్ సుధాకర్, మాధురి రాణి, మేరీ శారీ, శ్రీనివాసరావు, ఆశితన్, అజయ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తిమ్మాపురం పాఠశాల పిఇటిగా పని చేస్తూ గత నెలలో ఉద్యోగ విరమణ చేసిన కాటూరి కృష్ణన్‌ను పిఇటిలు సత్కరించారు.




సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.రవి, ఆశాలు

ఆశాల పనితీరు భేష్ : డిఎంహెచ్ఒ

ఆశాల సమస్యలపై అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆశాల పనితీరు భేషుగ్గా ఉందని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి అన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడంలో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆశాలతో సమావేశమయ్యారు. పలు ప్రాంతాల ఆశా కార్యకర్తలు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.రవి మాట్లాడుతూ 15 అర్జీలు వచ్చాయని, వీటిల్లో తన పరిధిలోని సమస్యలు తక్షణమే పరిష్కరిస్తానని, మిగతా వాటిని ఉన్నతాధికారులకు నివేదిస్తానని చెప్పారు. కార్యక్రమంలో డిపిహెచ్‌ఎన్ఒ బి.సురేఖ, ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి, డిసిఎం ఎన్.సురేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



దెబ్బతిన్న పైరు.. బీమాపై కంగారు..

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇటీవల వానలు, వరదలకు పైర్లు దెబ్బతిన్న నేపథ్యంలో పంటల బీమాపై ప్రభుత్వం కచ్చితమైన విధానాన్ని ప్రకటించకపోవడం రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఈ-క్రాప్ నమోదే పూర్తి కాలేదని, ఇక తమకు బీమా ఎప్పటికి అందుతుందని రైతులంటున్నారు. ఈ ఏడాది మండలంలోని 2,500 ఎకరాల్లో పత్తి సాగవగా అదంతా వరద బారిన పడింది. దీంతో తమకు ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన అమలు చేస్తారా? లేదా రాష్ట్ర ప్రభుత్వమే బీమా చెల్లిస్తుందా? అనే సందిగ్ధం రైతులను వెంటాడుతోంది. గత ప్రభుత్వ అమలు చేసిన బీమా విధానాన్ని కొనసాగిస్తారా? లేదా? అనేదీ తెలియడం లేదు. బీమా ప్రీమియం చెల్లిస్తామనే ప్రకటనా ప్రభుత్వం నుండి లేదు.

కౌలురైతులకు బీమా దక్కుతుందా?

నియోజకవర్గంలో దాదాపు 30 వేలకుపైగా రైతులుండగా సాగుదారుల్లో అధికశాతం మంది కౌల్దారే. సాగులో 70 శాతం శాతం భూమిని వారే చేస్తున్నారు. అయినా వీరికి కౌలుగుర్తింపు కార్డుల జారీ అంతంత మాత్రంగానే ఉంది. ఈ-క్రాప్‌లో భూయజమానుల పేర్లే నమోదు చేస్తుండడంతో ప్రభుత్వం ఏమైనా పరిహారం ఇస్తే తమకు దక్కదని కౌల్దార్లు ఆందోళనకు గురవుతున్నారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా ప్రస్తుత ప్రభుత్వమైనా కౌల్దార్లకు గుర్తింపు కార్డుల జారీలో నిబంధనలను మార్చాలని, అర్హులందరికీ కార్డుల జారీతో పాటు పథకాలనూ వర్తింపజేయాలని కోరుతున్నారు.

తల్లీపిల్లల ఆస్పత్రి వద్ద అన్నక్యాంటీన్

ప్రారంభించి రూ.1,10,116 విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక తల్లీపిల్లల వైద్యశాల వద్ద అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. పలువురికి స్వయంగా ఆయనే అన్నం వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డబ్బున్న వాళ్లకు ప్రభుత్వ సహకారం అవసరం లేదని, కూలినాలి చేసుకు బతికే పేదలకు అన్న క్యాంటీన్లు ఎంతో ఉపయుక్తమని చెప్పారు. పూటకు రూ.5తో మూడుపూటలా రూ.15కు నిరుపేదల కడుపు నింపడం అన్న క్యాంటీన్లు చిరస్థాయిగా కొనసాగాలన్నారు. తన వివాహ దినోత్సవం సందర్భంగా అన్న క్యాంటీన్‌కు రూ.1,10,116 విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో అన్న క్యాంటీన్‌కు ఎప్పుడు అవసరమైనా శివశక్తి ఫౌండేషన్, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ద్వారా సహాయ, సహకారాలు ఉంటాయన్నారు.



భోజనం అందిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

అన్న క్యాంటీన్‌కు రూ.11 వేల విరాళం అందించిన సురేంద్రను అభినందించారు. కార్యక్రమంలో వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, జనసేన పార్టీ సమన్వయకర్త కె.నాగశ్రీను రాయల్, బిజెపి నాయకులు ఎం.రమేష్, టిడిపి పట్టణ అధ్యక్షులు పి.ఆయుబ్ ఖాన్, పీవీ సురేష్ బాబు, షమీంఖాన్, జి.కోటేశ్వరరావు, లింగమూర్తి, శ్రీనివాసరావు, కృష్ణ పాల్గొన్నారు.

మద్యాన్ని మరింత ప్రోత్సహించేలా నూతన విధానం : ఐద్వా

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం ప్రజల ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీసేలా ఉందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ రంజాన్‌బీ, జి.రజిని, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.ఉమశ్రీ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ప్రభుత్వ దుకాణాల స్థానంలో ప్రైవేటు మద్యం షాపులకు అనుమతులివ్వడం అంటే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించడమే అవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా విమర్శించిన కూటమి ప్రస్తుతం మద్యం అమ్మకాల సమయాన్ని రాత్రి 9 గంటల నుండి 10 గంటలకు పెంచిందని, 3 వేల షాపులను 4 వేలకు పెంచిందని విమర్శించారు. మద్యాన్ని అంతటా అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వం విధానంగా ఉందని విమర్శించారు. తాగుడు వల్ల కుటుంబాలు సర్వనాశనం అవుతాయని, నేరాలు పెరుగుతాయని, మహిళలపై హింస, అత్యాచారాలు పెరుగుతున్నాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో 30 వేల మంది చనిపోయారని చెబుతున్నా వీటిని పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోడానికో, మద్యం ప్రియులను సంతృప్తి పరచడానికో, మద్యం వ్యాపారుల లాభాలను పెంచడానికో ఈ పాలసీని తెచ్చినట్లు ఉందని విమర్శించారు. మద్యపానాన్ని నిరుత్సాహ పరిచేవిధంగా ప్రభుత్వ విధానం ఉండాలని, పరిమిత సంఖ్యలోనే దుకాణాలను నిర్వహించాలని, వారానికి రెండు రోజులపాటు దుకాణాలను మూతేయాలని, బయట అమ్మకాలను పూర్తిగా నిషేధించాలని, ప్రతి పిహెచ్‌సి కేంద్రంలో డి అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

28న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలం ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం 28న నిర్వహిస్తామని ఎంపిడిఒ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి పి.ఝాన్సీ సాగర్ అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర అంశాలపై చర్చ ఉంటుందని, సభ్యులు, అధికారులు తన నివేదికలతో హాజరవ్వాలని కోరారు.

గృహ నిర్మాణ బిల్లులు చెల్లించాలి : సిపిఎం



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

టిడిపి హయాంలో 2016లో నిర్మించిన పక్క గృహాలకు బిల్లులు చెల్లించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల మహిళ శాఖ మహాసభ శుక్రవారం జరిగింది. విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం పలు సమస్యలపై తీర్మానాలను మహాసభ ఆమోదించింది. గ్రామంలో మురుగు కాల్వలను శుభ్రం చేయాలని, వీధిలైట్లను మరమ్మతు చేయాలని, మహిళా ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని మహాసభ డిమాండ్ చేసింది. అనంతరం నూతన కార్యదర్శిగా డి.మేరమ్మను ఎన్నుకున్నారు. సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్, డి.సుజాత పాల్గొన్నారు.



ప్రజాశక్తి - వినుకొండ

తమది మంచి ప్రభుత్వం అంటూ చంద్రబాబు, వికసిత్ భారత్ అంటూ మోడీ ప్రచారాలు చేయడమే తప్పా పేదల అభ్యున్నతి కోసం వారు చేసిందేమీ లేదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు అన్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని పుతుంబాక వెంకటపతి భవన్‌లో సుందరయ్య నగర్ శాఖ మహాసభ, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాపసభ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో శాఖ నూతన కార్యదర్శిగా ఎం.రామకృష్ణ ఎన్నికయ్యారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.హనుమంతరెడ్డి, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

సిపిఎం 88 తాళ్లూరు శాఖ మహాసభ తోట చుక్కయ్య అధ్యక్షతన జరిగింది. తాళ్లూరు, ఉయ్యందన గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలను మహాసభ ఆమోదించింది. సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు మాట్లాడుతూ తాళ్లూరు ఉయ్యందన వెళ్లే రోడ్డు దెబ్బతిన్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. తాళ్లూరు నుండి కందులూరిపాలెం వెళ్లే రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టాలని, సుమారు రెండు గ్రామాల్లోని 100 ఎకరాలకు సాగునీటి అందిస్తున్న చెక్ డ్యాముకు మరమ్మతులు చేయాలని, డొంకరోడ్లను అభివృద్ధి చేయాలని కోరారు. ఉయ్యందనలో అంగన్వాడీ కేంద్రానికి శాశ్వత భవనం నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా శాఖ నూతన కార్యదర్శిగా ఏపూరి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.మల్లేశ్వరి, మండల కార్యదర్శి టి.హనుమంతరావు, ఎ.వెంకట అప్పారావు, ఎ.బాలయ్య, కె.అన్నపూర్ణమ్మ, పి.పానయ్య పాల్గొన్నారు.



విలీన గ్రామల పారిశుధ్య కార్మికులకు రూ.21వేల వేతనమివ్వాలని వినతి

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థ ఆధ్వర్యంలో 21 గ్రామాల పారిశుధ్య కార్మికులకు 21000 వేతనం ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ ఆలిం భాషను కలిసి వినతిపత్రం అందజేశారు. విలీన గ్రామాల పారిశుధ్య కార్మికులు 475 మంది ఉన్నారని, వారికి రూ. 21000 వేతనం ఇవ్వడం లేదని విన్నవించారు. దీనిపై ఆప్కాస్ సంస్థ ఎండి ను కలవగా కార్పొరేషన్ కమిషనర్ నుండి లెటర్ వస్తే వెంటనే ఇస్తామని చెప్పినట్లుగా వారు కమిషనర్కు వివరించారు. ఈ సంవత్సరం మార్చి నుండి వేతనం రూ. 21000 ఇవ్వాల్సి ఉండగా, రూ.15000 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. అందువలన ఆప్కాస్ కు వెంటనే లెటర్ పంపించాలని విన్నవించారు. అదేవిధంగా ఆప్కాస్ లో లేని వందమంది కార్మికులకు వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని విన్నవించారు. ఒక్కొక్క చోట ఒక్కరకంగా వేతనం చెల్లిస్తున్నారని వారికి కూడా రూ.21000 ఇవ్వాలని విన్నవించారు. అదేవిధంగా పెండింగ్ ఏరియర్స్, ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలని కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు, యూనియన్ కార్పొరేషన్ కార్యదర్శి ఎస్ ఎస్ చెంగయ్య, సిఐటియు రాజధాని యూనియన్ నాయకులు ఎం రవి, తాడేపల్లి మండలం రూరల్ సిఐటియు నాయకులు డి వెంకటరెడ్డి, సిఐటియు మంగళగిరి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వై కమలాకర్, ఎం బాలాజీ పాల్గొన్నారు.



ఎంటిఎంసి కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

30న డిమాండ్స్ డే ర్యాలీ, ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

డిమాండ్స్ డే సందర్భంగా సెప్టెంబర్ 30న సిఐటియు దేశ వ్యాప్త పిలుపు మేరకు గుంటూరులో నిర్వహించే ర్యాలీ, ధర్నాను జయప్రదం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు బి లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు జి.పవన్ పిలుపునిచ్చారు. శుక్రవారం శుక్రవారం స్థానిక సూపర్ బజార్ సబ్ స్టేషన్లలో డిమాండ్స్‌డే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30న గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి కలెక్టర్ వరకూ ఉదయం 10 గంటలకు నిరసన ర్యాలీ, అనంతరం ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సంస్థలో పనిచేసే అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గుంటూరు డివిజన్, అమరావతి డివిజన్లో గత ఏడు నెలల నుండి కాంటాక్ట్ కార్మికులకు చెల్లించాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు చెల్లించాలని, 2018 నుండి పెండింగ్‌లో ఉన్న జాతీయ, పండగ సెలవు దినాలకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని తదితర డిమాండ్ల పరిష్కారానికి విద్యుత్ కార్మికులు పెద్ద సంఖ్యలో ర్యాలీ, ధర్నాలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు గంగాధర్, అమరావతి డివిజన్ ఉపాధ్యక్షులు ఎం.రవికుమార్, భాషా, ఏకలవ్య ఇతరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ నుండి కొత్త ఉత్పత్తులు

ప్రజాశక్తి-గుంటూరు

డిసిఎం శ్రీరామ్ లిమిటెడ్‌కు చెందిన శ్రీరామ్ ఫార్మ్ సొల్యూషన్స్ నుండి నూతన పంట రక్షణ, స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ ఉత్పత్తులను విడుదల చేసినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ బిజినెస్ హెడ్ సంజయ్చాబ్రా ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ క్రిమిసంహారక పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడానికి ప్రపంచంలో ఆవిష్కరణలతో రాణిస్తున్న కంపెనీల భాగస్వామ్యంతో కలిసి శ్రీరామ్ సైషో, శ్రీరామ్ క్రోన్, శ్రీరామ్ ట్రెక్సర్‌లను విడుదల చేశామన్నారు. ఈ శక్తివంతమైన క్రిమిసంహారకాలు పంటలు, ఉద్యాన పంటలలో ఎక్కువగా కనిపించే రసం పీల్చే, ఆకు నమిలే పురుగుల నుండి పంట రక్షణకు పేటెంట్ పొందిన సాంకేతికతలతో సూక్ష్మంగా రూపొందించబడ్డాయన్నారు. ఈ ఉత్పత్తులు ఆరోగ్యకరమైన పంటలను, అధికదిగుబడులను ప్రోత్సహిస్తాయని తెలిపారు. స్పెషాలిటీ ప్లాంట్ న్యూట్రిషన్ విభాగంలో శ్రీరామ్ ప్రోటోబజం ఉత్పత్తిని 'నానో లిక్విడ్ టెక్నాలజీ'ని చేర్చడం ద్వారా అభివద్ధి చేయటం జరిగిందని, ఇది సాగుదారులకు మెరుగైన లాభాలను అందిస్తుందన్నారు. ఈ కొత్త ఉత్పత్తి ఆవిష్కరణలు పెంపకందారులను వారి అభివద్ధి చెందుతున్న అవసరాలను పరిష్కరించే స్థిరమైన వ్యవసాయ పద్ధతులను నడిపే అత్యాధునిక పరిష్కారాలతో సాధికారత కల్పించడానికి కంపెనీ నిబద్ధతకు అనుగుణంగా ఉన్నాయన్నారు.

ప్రపంచ శాస్త్రవేత్తల్లో విజ్ఞాన్స్ అధ్యాపకులకు చోటు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఆరుగురు అధ్యాపకులు వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో చోటు దక్కించుకున్నారని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. శుక్రవారం వర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సి టీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కే.చంద్రశేఖర్, మెకానికల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ కే.వెంకటరావ్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, అడ్వాన్స్డ్ సీఎస్ఈ విభాగానికి చెందిన డాక్టర్ జోత్స్నాదేవి బోడపాటి, కెమికల్ విభానికి చెందిన ప్రొఫెసర్ టీ.సుబ్బయ్య వరల్డ్ టాప్ సైంటిస్ట్‌లలో నిలిచారని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు 2023 సంవత్సరం వరకు ఉన్న ఉత్తమ సైంటిస్ట్‌ల డేటాను తీసుకోవడంతో పాటు స్టాండర్డ్ సైన్స్ మేట్రిక్స్ క్లాసిఫికేషన్‌లో గల 44 సైంటిఫిక్ ఫీల్డ్స్, 174 సబ్‌ఫీల్డ్స్‌ను పరిగణలోనికి తీసుకొని ఈ ఫలితాలను వెల్లడించిందన్నారు. ఆయా అధ్యాపకులకు నగదు బహుమతులు అందించి విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు.



అధ్యాపకులతో లావు రత్తయ్య

నూతన కార్యవర్గం ఏర్పాటుకు కృషి

ప్రజాశక్తి-గుంటూరు :కష్టపడి నిర్మించుకున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని స్వార్థ శక్తుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డి.కాంత్‌రాజు, జి.ఆస్కార్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కృషి భవన్‌లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం సమావేశంలో కాంత్‌రాజు మాట్లాడుతూ సూర్యనారాయణ తన వ్యక్తిగత ఎదుగుదల కోసం అధికారంలో ఉన్న ప్రభుత్వానికి భజన చేస్తూ పదవుల కోసం సంఘాన్ని నిర్వీర్యం చేశాడని విమర్శించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆస్కార్‌రావు మాట్లాడుతూ తనను తొలగించానని చెప్తున్న సూర్యనారాయణ, నేను లేకుండా ఎలా సమావేశం నిర్వహించారని, కనీసం నాకు నోటీసు కూడా ఇవ్వలేదని, నా తొలగింపు ఉత్తర్వులు ఏవి అని ప్రశ్నించారు. తన పదవీ కాలం 2025 వరకూ ఉందని, బైలా ప్రకారం అప్పటిదాకా తాను ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతానని చెప్పారు. సంఘా నికి కొత్త రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటుకు, సూర్యనారాయణ బహిష్కరణను ఆమోదానికి, ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం, 12వ పిఆర్‌సిలో మెరుగైన వేతన స్కేళ్ల సాధనకు, తదితర సమస్యలపై కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.పవన్‌కుమార్, పి.అమ్మయ్య, మహబూబ్ బాషా, రత్నకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆస్కార్‌రావు

ఎంబిబిఎస్ విద్యార్థినికి శ్రీ భ్రమర ట్రస్ట్ ఆర్థిక సాయం



విద్యార్థినికి ఆర్థికసాయం పత్రాన్ని అందచేస్తున్న గల్లా రామచంద్రరావు, ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు

ఒడిశా రాష్ట్రం నుండి గుంటూరు నగరానికి వచ్చి స్థిరపడిన కృష్ణానందసింగ్ కుమార్తె శృతిసింగ్‌కు ఎంబిబిఎస్ చదువు నిమిత్తం శ్రీ భ్రమర టౌన్షిప్ అధినేత రామచంద్రరావు ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతుందని పత్రికల ద్వారా తెలుసుకున్న రామచంద్రరావు స్థానిక ఇన్నర్ రింగ్ రోడ్డులోని తమ కార్యాల యంలో రామచంద్రరావు, మాధవి దంపతులు విద్యార్థినితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థిని భవిష్యత్తుకి భరోసాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గళ్ళా రామచంద్ర రావు మాట్లాడుతూ శృతిసింగ్ 5ఏళ్ల ఎంబిబిఎస్ చదువుకు అయ్యే కాలేజీ ఫీజులు మొత్తం ట్రస్ట్ ద్వారా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో విద్యార్థి మంచి డాక్టర్‌గా ఎదిగి, పేదరికంలో ఉన్న విద్యార్థులకు ఆర్థిక సాయం చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గళ్లా మాధమి మాట్లాడుతూ శ్రీభ్రమరా ట్రస్ట్ ద్వారా అనేకమందికి ఆపన్న హస్తం అందిస్తూ, నేడు ఎంతో ఉన్నతమైన విద్యను పేదలకి చేరువ చేయడంలో కృషి చేస్తున్నట్లు చెప్పారు.



పేదల భూములకు పట్టాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - పెదకాకాని

సుందరయ్యకాలనీ, ఎన్టీఆర్‌కాలనీ, వడ్డెర కాలనీల్లో ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని, రోడ్లు, డ్రైనేజీ, మౌళిక వసతులు కల్పించాలని, వరదలకు దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలని, ముంపునకు గురైన వరి, పత్తి, మిర్చి పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని పెదకాకాని శాఖ మహాసభ తీర్మానించింది. శుక్రవారం పెదకాకాని సిపిఎం కార్యాలయంలో నాయకులు జి రాజా రమేష్ అధ్యక్షతన నిర్వహించిన మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై నేతాజీ ప్రసంగించారు. ముందుగా సిపిఎం నేత సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం నేతాజీ మాట్లాడుతు సీతారాం ఏచూరి తాను నమ్మిన సిద్ధాంతం కొరకు చివర వరకు పార్టీలో పని చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవటమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని తెలిపారు. మహాసభ శాఖ కార్యదర్శిగా బేతపూడి బాబురావు, సహాయ కార్యదర్శిగా జి రాజా రమేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సంద్భంగా మహాసభలో చేసిని పలు తీర్మానాల అమలుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ, నాయకులు కే సత్యనారాయణ యు శివయ్య బి బాబురావు బి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



వర్సిటీలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్లాస్టిక్ నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్సిటీలోని ప్రధాన క్యాంటీన్ వద్ద విద్యార్థులకు ఈ ప్లాస్టిక్ నిర్మూలనను వివరించారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యమయ జీవన విధానాన్ని పొందాలంటే ప్లాస్టిక్ రహిత సమాజం అవసరమని ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇన్చార్జి కోఆర్డినేటర్ డాక్టర్ వి . దివ్య తేజో మూర్తి పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ రవికుమార్, డాక్టర్ భవాని శంకర్, డాక్టర్ యుగంధర్ రెడ్డి, పుణ్యశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో స్వచ్ఛ కార్యక్రమం

ప్రజాశక్తి-తాడేపల్లి :తాడేపల్లి పట్టణంలోని డోలాస్‌నగర్ నుంచి పాత జాతీయ రహదారి ప్రకాశం బ్యారేజీ వరకు శుక్రవారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేశారు. గాంధీ జయంతి రోజు అక్టోబర్ రెండో తేదీ వరకు పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆరోగ్య సంరక్షణ సేవలు నిర్వహిస్తామని ఎంటిఎంసి కమిషనర్ అలీంబాష తెలిపారు. ఇటీవల వరదల వల్ల నీరు నిల్వ ఉండి తేమగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లడంతో పాటు దోమల నివారణకు మందులు పిచికారీ చేస్తామని తెలిపారు. మొక్కల పెంపకం, పార్కులను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపడతామని తెలిపారు. విద్యుత్, మంచినీరు ఆదా, ప్లాస్టిక్ నిరోధం, తాగునీరు క్లోరినేషన్ వంటి విషయాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఆరోగ్యకరమైన జీవితానికి నివాస ప్రాంతాల చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.



భవిత సెంటర్ పాఠశాల పరిశీలన

ప్రజాశక్తి - కారంపూడి

కారంపూడి మండల కేంద్రంలోని భవిత సెంటర్ పాఠశాలను శుక్రవారం సమగ్ర శిక్ష పల్నాడు జిల్లా ఐఇడి వింగ్ సహాయ సమన్వయకర్త ఆర్.సెల్వరాజ్ పాఠశాల పనితీరును పరిశీలించారు. పాఠశాలలోని దివ్యాంగ విద్యార్థి ఎస్‌కె ఎఎం.సిద్దిక్ పుట్టినరోజును ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భవిత సెంటర్‌లో నిర్వహించారు. దీనికి టిడిపి మండల అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు శెట్టి. హనుమంతరావు, స్థానిక జెడ్‌పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంత శివలు ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. అనంతరం వారు భవిత సెంటర్ నందు రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. భవిత సెంటర్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ఉపాధ్యాయుల పనితీరు, ప్రతి బుధవారం నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంప్‌ను పరిశీలించి తగిన సూచనలిచ్చారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారులు, భవిత పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాసరావు, భవిత పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.మాధవి, జి.మల్లిఖార్జునరావు, సిఆర్‌పిలు శ్రీనివాస్, మల్లేశ్వరి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - మాచర్ల

మెయింటినెన్స్ నిమిత్తం శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మాచర్ల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓఎస్డి ఏ.రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 33 కెవి ఎన్ఎస్ డ్యామ్ ఫీడర్ పరిధిలో రోడ్డు క్రాసింగ్ పనులు చేస్తుండడం వల్ల 33కెవి రైట్ కెనాల్ సబ్ స్టేషన్ పరిధిలోని మాచర్ల పట్టణంలోని పాత మాచర్ల, వినాయకుని గుట్ట, ఎంఎస్ఆర్ టౌన్ షిప్ పరిధిలో గల ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ఆయా ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎస్ఎమ్‌కెసి ట్రస్టు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - మాచర్ల

వేముల సుబ్బారావు, వేముల మణికుమార్, వేముల కిరణ్‌కుమార్ ట్రస్టు సేవలు అభినందనీయమని రిటైర్డ్ ఎంఇఓ వేముల నాగయ్య అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని సూర్య కిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో అన్నదానం చేశారు. దీనిని ఎంఇఓ వేముల నాగయ్య ప్రారంభించి మాట్లాడారు. అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు వేముల మాధవి, కన్వీనర్ తుమ్మేపల్లి సాంబశివరావులు మాట్లాడుతూ సుబ్బారావు, మణికుమార్; కిరణ్‌కుమార్‌లు కోవిడ్ సమయంలో చనిపోయారని వారి జ్ఞాపకార్థం ట్రస్టు ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు గాడిపర్తి శ్రీనివాసరావు, అక్బర్, ఉప్పుతోళ్ళ రమేష్, పుణ్యమూర్తి వెంకటేశ్వర్లు, బాలబోయిన పాపారావు, పఠాన్ జాన్‌ఖాన్, రాజు, ఆదివిష్ణుయాదవ్, సతీష్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



వాతావరణ కాలుష్యం బారి నుండి భవిష్యత్తు తరాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ కె.షమీ విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపసర్తి కోటేశ్వరమ్మ,వైస్ ప్రిన్సిపాల్ యు.శ్రీనివాసరావు, కళాశాల విద్యార్థులు, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

వంటనూనె కొనేటట్టు లేదు



ప్రజాశక్తి - చిలకలూరిపేట

వంటనూనెలు కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. అన్న చందంగా మారింది పేదమధ్యతరగతి కుటుంబాల పరిస్థితి. పెరిగిన నూనె ధర భారాన్ని తలకెత్తుకోవాలంటే తలభారమే అవుతోంది. మోడీ ప్రభుత్వం నూనె ధరలు పెంచి సాధారణ ప్రజల నడ్డివిరుస్తోంది.

కేంద్రప్రభుత్వం వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 20శాతం వరకు పెంచేసింది. దీంతో సనఫ్లవర్, సోయాబీన్, రిఫైన్డ్ పామాయిల్, వేరుశనగపై ఇంపోర్టు టాక్స్ 12.5శాతం నుంచి 32.5 శాతానికి చేరింది. అన్ని రకాల నూనెల ధరలు లీటర్‌పై ఒక్కసారిగా రూ.15-20 వరకు పెరిగాయి. పామాయిల్ ధర రూ.100 నుంచి రూ.115-120, సన్‌ఫ్లవర్ రూ.115 నుంచి రూ.130-140, వేరుశనగ నూనె రూ.155 నుంచి రూ.165-170కు చేరింది.

చిటపటాయిస్తున్న పామాయిల్ ధర

పట్టణ మండల స్థాయిలో సుమారుగా పేదలు 90 శాతం పామాయిల్‌ను వాడుతుంటారు. చిరు వ్యాపారస్తులు, టిఫిన్ బండ్ల వారు తదితరులు ఈ నూనెనే వాడుతుంటారు. పామాయిల్ ధర పెరగటంతో నిరుపేదలు, మధ్య తరగతి వాళ్లపై పెనుభారం పడింది. పట్టణంలో సుమారు 45,60వేల లీటర్లు పామాయిల్ నిత్యం వాడుతుంటారు. అలాంటిది ధర పెరగడంతో వారి పరిస్థితి అగోమ్యగోచారంగా మారింది.

ధరలను నియంత్రించాలి: పి.భారతి(గృహిణి)



ఏ కూర వండాలన్నా నూనె కొనాల్సిందే. కాస్త తక్కువైనా రుచి లోపిస్తుంది. అలాంటి వంట నూనె ధరలు ఈ స్థాయిలో పెరుగుతాయని ఊహించలేదు. ఈ ధర పెరుగుదల వల్ల అనివార్యంగా ఇక పిండి వంటల జోలికి పోకూడదనిపిస్తోంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ధరలను నియంత్రంచాలి.

నూనె ధరలు పెరిగినా కూలి పెరగదు: రమేష్(నిత్య కూలీ)

నూనె రేట్లు పెరిగినా కూలి మాత్రం పెరగడం లేదు. ప్రస్తుతం వంటనూనె పెరగటం చాలా ఇబ్బందికరంగా ఉంది. దసరా, దిపావళి పండుగలకు పిండిపదార్థాల వంటకు తప్పనిసరిగి నూనె అవసరం ఉంటుంది. ఇలా రేట్లు పెరగడం వల్ల వాటిని మాలాంటి సామాన్యులు ఎలా కొంటాము. దీనిపై ప్రభుత్వాలు స్పందించాలి.

రేషన్‌షాపుల్లోనే వంటనూనె ఇచ్చే ఏర్పాటు చేయాలి: అంజి(టాటా ఏసీ డ్రైవర్)



పెరిగిన వంటనూనెల ధరల వల్ల సామాన్యులు కొనే పరిస్థితి లేదు. రేషన్‌షాపుల్లోనే తక్కువ ధరకు పేదలకు అందించాలి. నూనె ధరలు పెరిగినా బండ్లకు బాడుగులు మాత్రం పెరగడం లేదు. పాత రేట్లతోనే కుటుంబాన్ని నెట్టుకురావాలంటే సాధ్యం కావడం లేదు. ఎంత వచ్చినా వంట నూనె కొనేట్టు లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేరిగిన రేట్లను వెంటనే తగ్గించాలి. పూర్తిస్థాయి సబ్సిడీలో రేషన్ కార్డులున్నా వారికి తగ్గింపు రేట్లతో రేషన్ షాపులలోనే ఇవ్వాలి.







100రోజుల పాలనపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

అమ్మ లాగా అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ల ఆరంభమే ఇది మంచి ప్రభుత్వం ఘనత అనీ మాజీమంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొని వందరోజుల పాలనలో అమలు చేసిన పథకాలు ఇంటింటికి వెళ్లి వివరించారు. అనంతరం ఎన్టీఆర్ సుజలా స్రవంతి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ల ఆరంభంతో సంక్షోభంలో సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుందన్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది విధిగా ప్రతి ఇంటకీ వెళ్లి పాలన, రాబోయే రోజుల్లో తీసుకోవాల్సిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుపై ప్రజాభిప్రాయ సేకరణ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మురళీకృష్ణ, ముప్పాళ్ల తహశీల్దార్ భవానీ శంకర్, ఈవోఆర్డీ రూపావతి, టిడిపి నాయకులు దరువూరి నాగేశ్వరరావు, గోగినేని కోటేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు, బోప్పూడి శ్రీనివాసరావు, రావిపాటి మధుబాబు, శిరిగిరి వెంకట్రావు, అత్తోటకృష్ణ, దరువూరి శ్రీను, మైనారిటీ సెల్ షేక్ మాబుసుభాని, నాము శివ, పోలూరి యల్లమంద, డబ్బుకోట్టు నారాయణ, లీలాఫర్, మోలాలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- చిలకలూరిపేట

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు గణపవరం గ్రామంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, మాజీ సర్పంచి వలేటి హిమవంతరావుల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి వెళ్లి మంచి ప్రభుత్వం అనే స్టికర్ని గోడలకు అంటించారని మున్సిపల్ ఫ్లోర్ లెటర్ గంగా శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు మాలెంపాటి లక్ష్మీనారాయణ.గణపవరం గ్రామానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు.

ప్రజాశక్తి -చిలకలూరిపేట:మండలంలోని రాజపేట, మురికిపూడి గ్రామాలలో 'వంద రోజుల మంచి ప్రభుత్వం' గురించి ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచి వివరించారని టిడిపి మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ అన్నారు. వివిధ గ్రామాల్లో శుక్రవారం ప్రచారం చేశామన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగామన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి గంజి శ్రీనివాసరావు, నియోజకవర్గ స్పెషల్ నోడల్ అధికారి ఎన్.ముని, ఎంపిడిఓ కె.శ్రీనివాసరావు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 100 రోజులలో ప్రజల మన్ననలు పొందిందని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 22వ వార్డులో కూటమి ఆధ్వర్యంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయటం, పెన్షన్ మొత్తం పెంపు, మెగా డిఎస్‌సి ప్రకటన మంచి పరిణామాలుగా వివరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, నాయకులు యేనుమల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, సూరే యల్లమంద, మున్సిపల్ కౌన్సిలర్ మదార్‌సాహెబ్, వజ్రానాయక్, కంభంపాటి అనిల్‌కుమార్, కొమెర అనంతరాములు, బిజెపి నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కనగంటి కోటేశ్వరరావు, ఓర్సు క్రాంతికుమార్, యేచూరి సురేష్, జనసేన నాయకులు కొమెర లాల్‌క్రిష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురిసౌత్‌లో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని కూటమి నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, నాయకుడు ఎన్.బసివిరెడ్డి, మైలపల్లి అప్పలరాజు, సత్తిబాబు, తోటకూర పరమేశ్వరరావు, జనసేన అధ్యక్షుడు రాహుల్, గంటా ధనుంజయరావు, ఎరిపల్లి వెంకటేశ్వర్లు, నర్సింహులు, కట్టా రాజు, రామచంద్, పవన్, నూకరాజు, రాజారావు, శ్రీను, గొట్టిముక్కల బాబు, పండు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాశిపాడు, గారపాడు గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు అత్తి మల్ల రమేష్, జనసేన పార్టీ అధ్యక్షులు మల్లెల వెంకట చలపతిరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ మండలం దొండపాడులో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేసిన వందరోజుల్లో మంచి పనులపై వివరించారు. వినుకొండ ఎమ్మార్వో, ఎంపీడీవో హౌసింగ్ డిఇ స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. మాదినేని ఆంజనేయులు, మద్దూకూరి రామ బ్రహ్మం, మక్కెన కొండలు, వజ్రాల కష్ణ రెడ్డి, మూతినేని ఏడుకొండలు, రామినేని రామాంజనేయులు, యాదగిరి రామయ్య, కర్లకుంట వెంకట నరసయ్య, కానాల వెంకటేశ్వర రెడ్డి, అన్నెం వెంకటేశ్వర రెడ్డి, మంత్రు నాయక్ భూక్యా మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు రావూరి చెంచయ్య, దొండపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.' 'ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పట్టణంలో స్థానిక 03,11 వార్డులలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

100 రోజుల పాలన, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ వెంకటరమణారెడ్డిలు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. స్వచ్ఛత హీ సేవా ర్యాలీని అధికారులు, ప్రజాప్రతినిధులు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుక్రవారం నిర్వహించారు.

'ఇది మంచి ప్రభుత్వం' అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజల ఆకాంక్షలు, అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం గుంటూరు జిల్లాలో పలుచోట్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అంకమ్మ నగర్‌లో ' ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జిఎంసి అధికారులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం 100 రోజుల పాలనలో అమలు చేసిన కార్యక్రమాలను వివరించారు. అమలు చేసిన కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేసి, స్టిక్కర్లను అతికించారు. వృద్ధాప్య, దివ్యాంగుల పింఛన్లు పెంపు, మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల, అన్నక్యాంటిన్ల



ఏర్పాటు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, తదితర ప్రభుత్వం చేపట్టిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా కాలనీలో పారిశుధ్య కార్మికులు సక్రమంగా వ్యర్థాలు తొలగించట్లేదని, కాల్వలు శుభ్రం చేయట్లేదని ఈ సందర్భంగా స్థానికులు కలెక్టర్‌కు తెలిపారు. పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి వ్యర్థాలు సేకరించేలా పర్యవేక్షించాలని, ఇక్కడ పనిచేస్తున్న వారిని వేరొక చోటకు బదిలీ చేసి, వేరే ప్రాంత కార్మికుల్ని ఇక్కడ నియమించాలని అధికారుల్ని ఆదేశించారు. **పజాశక్తి-తాడేపల్లి** :రాజధానిలో భాగమైన ఉండవల్లిలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు జంగాల వెంకటేష్ ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో విఆర్‌ఒ ప్రవల్లిక, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఇఒ శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కృష్ణపావని, శశికళ, సంగీత, అనిల్‌కుమార్, కూటమి నాయకులు సిహెచ్.రాజారమేష్, జి.వినయ్, ఎస్. బుచ్చిబాబు, ఎ.రమేష్, జి.బసివిరెడ్డి, వి.నరేంద్ర, భార్గవ్, ఎస్.లీలాకృష్ణ, రామారావు, రాము తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మంగళగిరి:** మంగళగిరి పట్టణంలోని శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయం వద్ద ఉన్న కళ్యాణ మండపం నందు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 'ఇది మంచి ప్రభుత్వం' అనే నినాదంతో ప్రజావేదిక నిర్వహించారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ ఆలీమ్ బాషా ప్రసంగించారు.



సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళం

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు నాన్ టీచింగ్ సిబ్బంది ఒకరోజు జీతాన్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఆచార్య జీ.సింహాచలంను కలిసి అంగీకారపత్రాన్ని ఆయనకు అందజేశారు. 59 మంది రూ.48675లను విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్‌కు సెప్టెంబర్ నెల వేతనంలో మినహాయించుకోవాలని కోరారు. రిజిస్ట్రార్‌ను కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షుడు కెవి.సుధీర్, కార్యదర్శి డి.శివరామకృష్ణ, అసోసి యేషన్ సలహాదారులు కె.కనకరాజు, బి.అజయ్ బాబు ఉన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు :విజయవాడ వరద బాధితుల సహాయార్థం సిఎం సహాయనిధికి రాజధాని అమరావతి పరిధిలోని దొండపాడు గ్రామ టిడిపి నాయకులు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. చెక్కును ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు గుంటూరులోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో చెక్కు అందజేశారు. మాజీ ఎంపిటిసి, మహిళా విభాగం నాయకురాలు మైనేని గిరిజ పాల్గొన్నారు.

క్లాప్ మిత్రలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మండల పరిధిలోని ఈదులపాలెం గ్రామ పంచాయతీలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి క్లాప్ మిత్రాలకు ఇచ్చే చెత్తను తడిపొడిగా వేరు చేసి విడివిడిగా ఇవ్వాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీ పరిధిలో గల క్లాప్ మిత్రా సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పెద గొట్టిపాడు పిహెచ్‌సి క్లస్టర్ డాక్టర్ హేమంత్ క్లాప్ మిత్రాలకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల స్వచ్ఛ భారత్ మిషన్ రీసోర్స్ కో-ఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, ఈదులపాలెం పంచాయతీ కార్యదర్శి పి.శివాజి, నడింపాలెం ఎమ్ఎల్‌హెచ్‌ఓ శివసాయి, యనమదల సచివాలయ ఏఎన్‌ఎం వి.అనిత, పలువురు ఆశా కార్యకర్తలు, ఐటీసీ, ఫినిష్ సొసైటీ ప్రాజెక్టు అసోసియేట్ కో-ఆర్డినేటర్ ఉమా మహేశ్వరి, వాటర్ ఎయిడ్ సంస్థ కమ్యూనిటీ ఫెసిలిటేట్ పి.వేణు పాల్గొన్నారు.

50 మందికి కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 50 మంది మహిళలకు మంగళగిరి టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో ఉచితంగా శుక్రవారం కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి టి జానకి దేవి, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, దుగ్గిరాల ఇంఛార్జ్ ఎంపీపీ షేక్ జబీన్, మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, గుంటూరు పార్లమెంటు తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి ఉన్నం ఝాన్సీ రాణి, అలేఖ్య పాల్గొన్నారు.

అక్కినేని చిత్రంతో పోస్టల్ స్టాంప్ విడుదల చేయాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా అయన చిత్రంతో పోస్టల్ స్టాంప్ విడుదల చేయాలని మా ఏపీ తీర్మానాన్ని ప్రకటించింది. మూవి ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సినీ దర్శకుడు దిలీప్ రాజా అధ్యక్షతన స్థానిక రత్న ఫార్చ్యున్ కల్యాణ మండపంలో అక్కినేని శతజయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. మా ఏపీ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపించినట్లుగా అయన తెలిపారు. తొలుత అక్కినేని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దిలీప్ రాజా మాట్లాడుతూ ప్రతి పాత్రకూ ప్రాణం పోసిన మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు అని కొనియాడారు. నటనలో అక్కినేని ఒక విశ్వ విద్యాలయంగా ఆయన అభివర్ణించారు. అక్కినేని నటించిన దేవదాసు, ప్రేమాభిషేకం, మాయాబజార్, మేఘసందేశం సినిమాలు తెలుగు చలనచిత్ర సీమలో చెరగని ఆస్తి అన్నారు.



ప్రముఖ పారిశ్రామికవేత్త కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన పర్సనాలిటీకి తగిన పాత్రలనే ఎంపిక చేసుకొని ఆయా పాత్రలకు నూరుశాతం న్యాయం చేసినందుకే పద్మశ్రీ, పద్మవిభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, పద్మభూషణ్ అవార్డులు అక్కినేనిని వరించాయని చెప్పారు. కార్యక్రమంలో దర్శకుడు రత్నాకర్, నటుడు వెలగా సుభాష్ చంద్రబోస్, మిలటరీ ప్రసాద్, రావూరి సురేష్‌బాబు, బెల్లంకొండ వెంకట్, కొండముడి జయకర్ డాక్టర్ భూషణం, రమణయ్య, బసవయ్య పాల్గున్నారు.

ఆదాయపు పన్ను చెల్లింపుపై అవగాహన అవసరం

ప్రజాశక్తి తెనాలి

ఉద్యోగులు మొదలు వ్యాపారుల వరకు ఆదాయపు పన్ను చెల్లింపుపై అవగాహన కలిగి ఉండాలని విజయవాడ ప్రిన్సిపల్ కమిషనర్ ఆఫ్ ఇన్కామ్‌టాక్స్ సునీత బిళ్ళ అన్నారు. స్థానిక బోస్ రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పట్టణానికి చెందిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆదాయపు పన్నుపై అవగాహనా సదస్సు నిర్వహించారు. తెనాలి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేసు శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథి సునీత మాట్లాడుతూ పన్ను విధానం, దాని చెల్లింపు, ఏయే కేటగిరీల వారికి పన్ను వర్తిస్తుంది, దానికి సంబంధించిన స్లాబ్ వివరాలను వెల్లడించారు. గుంటూరు రేంజ్ అడిషనల్ కమిషనర్ ఆఫ్ ఇన్కామ్‌టాక్స్ ఒఎన్.సుప్రియ రావు మాట్లాడుతూ పన్నులు ప్రభుత్వానికి



ఆదాయ వనరు అని పేర్కొన్నారు. వ్యాపారులు, ఉద్యోగులు ఆదాయపన్ను పరిధిలో ఉన్న ప్రతిఒక్కరూ నిర్దిష్టంగా పన్నులు చెల్లించాలన్నారు. సదస్సులో తెనాలి ఇన్కామ్‌టాక్స్ అధికారి జెజిఎస్.కిషోర్ కుమార్, వ్యాపారులు ఉప్పల వరదరాజులు గుండా కోటేశ్వరరావు, చార్టెడ్ అకౌంటెంట్ రావూరి సుబ్బారావు, కుమార్ పంప్స్ అధినేత కె.సుబ్రహమణ్యం, మాలేపాటి వేణు, ఎం తిరుమల భాస్కరుని శ్రీనివాసరావు, టి.వెంకటరమణరావు పాల్గొన్నారు.

మాజీ సిఎం జగన్, సుబ్బారెడ్డి దిష్టిబొమ్మలు దహనం

ప్రజాశక్తి - దుగ్గిరాల

తిరుమతి తిరుమల భక్తులు ఎంతో పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదాలను అపవిత్రం చేశారని మండల కేంద్రం దుగ్గిరాలలోని శివాలయం సెంటర్లో మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డిల దిష్టిబొమ్మలను శుక్రవారం దగ్ధం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించారని విమర్శించారు. టిడిపి, జనసేన బిజెపి పార్టీ నాయకులతోపాటు కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల వారు వారి చర్యలను విమర్శించారు. ఈ కార్యక్రమంలో వల్లూరు నరసింహారావు, పి.గణేష్ యాదవ్ చుండూరు



ఉమామహేశ్వరరావు గద్దె శ్రీనివాస్ దేవరపల్లి చంటి లియాఖత్ ఖాన్ నిమ్మగడ్డ నాని వాసిరెడ్డి సుధాకర్ రవి యాదవ్ పాల్గొన్నారు.

ఆన్లైన్ వెబ్ ఆప్షన్స్‌లో పాల్గొనండి

ప్రజాశక్తి - తాడికొండ: ఆచార్య ఎన్‌జీ.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరానికి బైపిసి విభాగంలో బిఎస్సీ (హాన్స్) అగ్రికల్చర్ బి.టెక్ (ఫుడ్ టెక్నాలజీ) మొదటి దశ ఆన్లైన్ వెబ్ ఆప్షన్స్ ప్రక్రియ ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆన్లైన్ వెబ్ ఆప్షన్స్ ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.



యూనివర్సల్ లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని నరసరావుపేట రోడ్డులోని డోకిపర్రు యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ భాగం, సెయింట్ జోసెఫ్ జనరల్ హాస్పిటల్ గుంటూరు ఆధర్యంలో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ పల్మానాలజిస్ట్ డాక్టర్ పటేల్ అతీఫ్ సయ్యదామిన్ మాట్లాడుతూ విద్యార్థులు, వైద్యుల పర్యవేక్షణలో రక్తదానం చేయడం వలన గుండెకు మెరుగైన ఆరోగ్యం, చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోయి దీర్ఘాయువు లభిస్తుందని అన్నారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ ఫాదర్ పి బాలస్వామి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. సమాజంలో ఇతరులకు సేవ చేసే గుణం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.కోటిరెడ్డి, సెయింట్ జోసెఫ్ జనరల్ హాస్పిటల్ రక్తదాన విభాగపు ఇన్‌ఛార్జి సిస్టర్ సెల్విరాణి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నూతక్కి రమేష్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.మర్రెడ్డి, పలువురు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకుకూరలలో పోషకాలు మెండు

ప్రజాశక్తి - తాడికొండ

ఆకుకూరల్లో అనేక పోషకాలు లభ్యమవుతాయని అంగనవాడి పర్యవేక్షకురాలు వై.శ్రీలత పేర్కొన్నారు. బడేపురంలోని అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాలింతలు గర్భిణీలు మునగాకును ఆహారంగా తీసుకోవడం వలన అనేక పోషకాలు లభిస్తాయన్నారు. అంగన్వాడి కేంద్రాల నుంచి అందించే గుడ్డు, పాలు, పప్పులు తదితర ఆహార పదార్థాలతో పాటు ప్రతిరోజూ ఆకుకూరలు, పండ్లు డ్రై ఫ్రూట్స్ తీసుకోవాలన్నారు. దీనివల్ల వల్ల రక్తహీనత తదితర రుగ్మతలు రాకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఇ.పద్మావతి, బి.నాగమ్మ, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీదేవమ్మ, సువర్ణ, బాయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

ఫ్రైడే డ్రై డే అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని 16వ వార్డు చినరావూరు తోట, వైకుంఠపురం కాలనీ ప్రాంతంలో దోమల ద్వారా వ్యాపించే వివిధ రకాల వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని వార్డ్ కౌన్సిలర్ దివి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి లోపల ఉండే గృహోపకరణాలు ఫ్రిజ్ వెనుక భాగం, కూలర్లు, పనికిరాని ప్లాస్టిక్ సామాన్లు, టైర్లు, కొబ్బరి బోండాలు, మూతలు లేని ఓవర్ హెడ్ ట్యాంకులు, నీళ్లుఇంకని పూల కుండీల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఇంటి ఆవరణలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ర్యాలీలో ఇంటింటికి కరపత్రాలు పెంచారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి సిహెచ్.ప్రభాకర రెడ్డి, దివి సత్యనారాయణ, డి.శ్యామ్ సన్, ఆరోగ్య సిబ్బంది ఎ.బాలచంద్రమౌళి, తెనాలి పట్టణ సబ్ యూనిట్ అధికారి ఎస్.ఉమాకాంత్, జి.రవికుమార్, డి.శ్రీనివాసరావు, బి.మల్లేశ్వరరావు, టి.రామప్రసాద్, జి చంద్రశేఖర్, షేక్ నవీద్, షేక్ రషీద్, ఎం.రత్నాకరరావు, షేక్ బాషిద్, మాధవి పాల్గొన్నారు.




ఎస్‌కెబిఎం స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి



ఎస్‌కెబిఎంలో మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే మాధవి

స్థానిక 24వ డివిజన్ లో ఉన్న యస్.కే.బి.యం స్కూల్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం సందర్శించారు. స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ బూని పర్యావరణహితం కోసం మొక్కలు నాటాలని మాధవి పిలుపునిచ్చారు. తొలుత స్కూల్ ఆవరణ, పాఠశాల గదులను పరిశీలించారు. పాఠశాల ఆవరణ మరియు గదులు అపరిశుభ్రంగా ఉండడాన్ని గుర్తించి, పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత కోసం శ్రమదానం చేసి పరిశుభ్రత కోసం బాటలు వేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. అదేవిధంగా గతంలో కురిసిన భారీ వర్షాలకు పాఠశాల ప్రహరీ గోడ పీకల వాగుకు అనుకొని ఉండటం వల్ల, వాగు ప్రవాహానికి అది కూలిపోయినదని దీనివల్ల విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని, వెంటనే నిర్మించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వైవి ఆంజనేయులు, తదితరులు

చలపతిలో ఎఎన్‌యు దూర విద్యాకేంద్రం

ప్రజాశక్తి-గుంటూరు :చలపతి డిగ్రీ కాలేజి కేంద్రంగా ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ దూర విద్య కేంద్రం అనుబంధంతో సర్టిఫికెట్, డిప్లమా అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ నుండి 28 కోర్సులు 2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రారంభమైనట్లు చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం కోర్సులకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. డిప్లొమా కోర్సులలో ఫుడ్ ప్రొడక్షన్, సైకలాజికల్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్, సర్టిఫికెట్ కోర్సుల కింద హోటల్ అండ్ హాస్పిటల్ హౌస్ కీపింగ్, హెచ్ఐవి, ఎయిడ్స్ కౌన్సెలింగ్ కోర్సులు, అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల కింద పలు రకాల బిఎ, బికాం కోర్సులు, యంఎ కోర్సులు, యంఎస్‌డబ్ల్యూ, యం.కాం, బ్యాచ్‌లర్ ఆఫ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్సెస్, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ కోర్సులను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభం అయ్యి, అడ్మిషన్లు కూడా మొదలయ్యాయన్నారు. కోర్సులలో చేరదలచిన వారు https://anucde.org/dashboards/analytics వెబ్‌సైట్ ద్వారా అడ్మిషన్లు పొందచ్చన్నారు. ప్రవేశం పొందిన వారికి ప్రతి ఆదివారం చలపతి డిగ్రీ కాలేజి ప్రాంగణంలో క్లాసులు జరుగుతాయన్నారు. అంతే కాకుండా ఎన్ఇపి-2020 ప్రకారం ప్రతి విద్యార్థి ఫార్మసీ, ఇంజినీరింగ్‌తోపాటు, అదనంగా ఒకటి గానీ, రెండు డిగ్రీలు పొందే అవకాశం కల్పించారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి మహాకవి జాషువా జయంతి వారోత్సవాలు

మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మహాకవి జాషువా జయంతి వారోత్సవాలను ఈనెల 22 నుంచి నిర్వహిస్తున్నట్టు మాజీ మంత్రి, మహాకవి జాషువా కళాపీఠం చైర్మన్ డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం అరండల్ పేట లోని తన కార్యాలయంలో మహాకవి జాషువ 129వ జయంతి వారోత్సవాలు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ జాషువా పద్యానికి పట్టాభిషేకం పేరుతో జరుగుతున్న జయంతి వారోత్సవాల్లో భాగంగా 22వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలోని అన్నమయ్య కళావేదికలో జాషువా పద్యానికి పట్టాభిషేకం అంశం పై ముఖ్యఅతిథిగా అనంతపురం కేంద్రీయ విశ్వ విద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గరికపాటి గురజాడ ప్రసంగించనున్నట్లు తెలిపారు. 23వ తేదీ ఆదివారం మార్కెట్ సెంటర్ లోని హిందూ కాలేజ్ న్యూ సెమినార్ హాల్లో జాషువా సాహిత్యం సామాజిక సంస్కరణ అంశంపై హిందూ కాలేజీ ప్రిన్సిపాల్ పీఎం ప్రసాద్ ముఖ్యఅతిథిగా, 24వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ఏసీ కళాశాలలోని జెడి శీలం కాన్ఫరెన్స్ హాల్లో క్రీస్తు చరిత్ర కండకావ్యంపై ఏసీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ టీ.మాథ్యూ భాస్కర్, గుర్రం జాషువా స్మారక సమితి చైర్మన్ డాక్టర్ పెద్దింటి యోహానులు ముఖ్య వక్తలుగా ప్రసంగిస్తారని తెలిపారు. నాలుగో రోజు అయిన సెప్టెంబర్ 25 బుధవారం సాయంత్రం మూడు గంటలకు బ్రాడీపేట 2/7 లోని శారదా నికేతన్‌లో జాషువా సాహిత్యంలో స్త్రీ అంశంపై జెకెసి కళాశాల రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ మత్త విజయ శ్రీ, శారదా నికేతన్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కోటి రత్నం ప్రసంగిస్తారని తెలిపారు. 5వ రోజు సెప్టెంబర్ 26 గురువారం ఉదయం 10 గంటలకు కన్నా వారి తోట జాషువా విగ్రహం వద్ద జాషువా సాహిత్యం జీవితం అనే అంశంపై తెనాలి ఏపీపీ పరశుపోగు సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా, ఆరో రోజు సెప్టెంబర్ 27వ తేదీ శుక్రవారం సాయంత్రం 4గంటలకు గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం, ప్రజానాట్యమండలి, కెవిపిఎస్ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో కవితా పురస్కార ప్రధానోత్సవం, బృందావన్ గార్డెన్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏడవ రోజు 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ కార్య క్రమం ఉంటు ందని వివరించారు. ఈ సమావేశంలో మాదిగ జన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



ఆహ్వానపత్రికను ఆవిష్కరిస్తున్న డొక్కామాణిక్య వరప్రసాద్ తదితరులు

మధ్యాహ్న భోజనానికి 12 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం

ప్రజాశక్తి-గుంటూరు



బియ్యం లోడుతో ఉన్న లారీ వద్ద కలెక్టర్, ఎమ్మెల్యే రామాంజనేయులు తదితరులు

గత నెలల్లో జిల్లాలో కురిసిన అధిక వర్షాలు, వరదలతో ముంపునకు గురైన ప్రజల సహాయార్థం ప్రత్తిపాడు నియోజకవర్గంలో సేకరించిన బీపీటీ సన్న బియ్యాన్ని విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి అందజేయడం ఎంతో ముదావహం అని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ అన్నారు. శుక్రవారం 12 మెట్రిక్ టన్నుల బీపీటీ సన్న బియ్యం బస్తాలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ కి అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రత్తిపాడు నియోజకవర్గంలో రైతులు, ఇంటింటి నుండి ఐదు కిలోల చొప్పున బీపీటీ సన్న బియ్యాన్ని సేకరించడం జరిగిందని, బియ్యం అందించలేని వారు నగదు ఇచ్చారన్నారు. ఆ విధంగా 14 మెట్రిక్ టన్నుల బియ్యం, రూ.40 లక్షల నగదు సేకరించటం జరిగిందన్నారు. అందులో రెండు మెట్రిక్ టన్నుల బియ్యాన్ని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్తిపాడు శాసన సభ్యులు అందించారన్నారు. మిగిలిన బియ్యాన్ని మొదటి ప్రాధాన్యతగా వరద ప్రభావిత ప్రాంత స్కూళ్ళకు మధ్యాహ్న భోజనం కొరకు డిఇఒ ద్వారా పంపంటం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వరదలతో సతమతమైన వరద బాధితులకు సహాయం అందించాలనే ఆలోచన వచ్చిందని, ఆ మేరకు మూడు రోజులు 47వ డివిజన్ వైయస్సార్ కాలనీ పరిసరాల్లో ఆహార పదార్థాలు, పాలు , బిస్కెట్లు అందివ్వడం జరిగిందన్నారు. ప్రత్తిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు, పెదనందిపాడు మండలాల్లో ప్రతి ఇంట్లో మేము సైతం అనే కాన్సెప్ట్‌తో బియ్యం, నగదు సేకరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిఈఓ శైలజ, డిఎస్ఓ కోమలి పద్మ, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రముఖులు పాల్గొన్నారు.

జిజిహెచ్ అభివృద్ధికి ఎన్ఆర్ఐల సహకారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



డాక్టర్ కిరణ్‌కుమార్‌కు అభినందనలు తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ శుక్రవారం విధుల్లో చేరారు. అమెరికా పర్యటన ముగించుకుని విజయవాడ ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా డి ఎం ఈ కార్యాలయానికి వెళ్లి తిరిగి విధుల్లో చేరుతున్నట్లు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం జిజిహెచ్‌కి వచ్చిన డాక్టర్ కిరణ్ కుమార్ ను పలువురు వైద్యులు, వైద్యతేర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిని ఏవిధంగా అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్లాలన్న అంశాలపై, మాత శిశు సంరక్షణ కేంద్రం నిర్మాణం కోసం ప్రవాస భారతీయులతో చర్చించామన్నారు. దాదాపు రూ.వంద కోట్లతో ఎం సీ హెచ్ నిర్మాణం పూర్తి చేసుకునే దశలో ఉందన్నారు. మరింతగా విరాళాలు సేకరించి ఇంకా అభివద్ధి చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కోసం జింకాన మరింతగా ముందుకు రావాలని మంత్రి సత్యకుమార్ కోరారని ఆయన చెప్పారు. ఆసుపత్రిలో అవసరమైన మెరుగైన సౌకర్యాలను కల్పించాలని మంత్రి కోరినట్లు ఆయన చెప్పారు. ప్రతి విభాగాన్ని విశదీకరించడంతో అనేకమంది అభినందనలు తెలిపారు. జిజిహెచ్‌లో మెరుగైన అవసరాలు, మెరుగైన వ్యవస్థను ఏర్పాటు చేయాలనీ ప్రవాస భారతీయులను కోరానని అందుకు వారంతా అంగీకరించారన్నారు. ఫార్మసీ విభాగంను అన్ని వార్డుల్లో ఏర్పాటు చేయాలనీ, రోగులకు అందించే డైట్ ను అత్యంత ఆధునీకరణ పద్ధతిలో ఉండే విధముగా ఏర్పాటు చేయాలనీ కోరినట్లు అయన చెప్పారు. ఏం సి హెచ్ కోసం దాదాపు రూ. 30 కోట్లకు అవసరమైన వైద్య పరికరాలను అందించాలని కోరినట్లు అయన చెప్పారు. ఏన్నో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన జిజిహెచ్ ప్రధాన ప్రవేశ ద్వారం మార్చాల్సిన అవసరం ఉందని కోరినట్లు అయన చెప్పారు. పొదిల ప్రసాద్ బ్లాక్ లోని మరో రెండు అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. రెండు అంతస్తుల్లో కిడ్నీ, జీర్ణకోశ వ్యాధులకు సంబంధించి వార్డులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినందుకు జింకాన వైద్యులు అభినందించారని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆసుపత్రిలోని ప్రతి కార్యక్రమాన్ని అభివృద్ధి చేసేందుకు ఎన్ఆర్ఐలు ముందుకు వస్తున్నారని తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న తులసి యోగీష్‌చంద్ర

ఘనంగా తులసీ యోగిష్‌చంద్ర పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగిష్‌చంద్ర పుట్టినరోజు వేడుకలు శుక్రవారం అరండల్‌పేటలోని యోగి భవన్‌లో ఘనంగా జరిగాయి. తులసి ఆఫీస్ సిబ్బంది, మిత్రులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్‌చేసిన యోగిష్ వారితో కొన్ని జ్ఞాపకాలను, అనుభూతులను పంచుకున్నారు. పలువురు ప్రముఖులు, శ్రేయోభిలాషులు, అభిమానులు ఆయనను పుష్పమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తులసి యోగిష్ మాట్లాడుతూ సంస్థ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి ఒక్క ఉద్యోగిని ఆయన ప్రశంసించారు. తాను, తన సోదరుడు తులసి కృష్ణ చైతన్య తులసి గ్రూప్ సంస్థలను ఎంతో బాధ్యతతో తమ తండ్రి తులసి రామచంద్రప్రభు ఆశయాలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన ఉత్పత్తులను విని యోగదారులకు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు టీ.వీ.రావు, చందు సాంబశివరావు, ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, మలిశెట్టి సుబ్బారావు, తోట రామకృష్ణ, తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జిఎంసి కార్మికులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజారోగ్య పరిరక్షణకు నిరంతరం కషి చేస్తున్న ప్రజారోగ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేస్తున్న ఐటిసి బంగారు భవిష్యత్ ప్రతినిధులును గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అభినందించారు. శుక్రవారం స్వచ్ఛత హీ సేవాలో భాగంగా స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో ఐటిసి బంగారు భవిష్యత్ ఆధ్వర్యంలో జిఎంసి ప్రజారోగ్య కార్మికులకు వైద్య పరీక్షలు, ఆర్థిక పొదుప పై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గతంలో ఊరంటే గుంటూరు పేరుతో పారిశుధ్యంలో మెరుగైన ఫలితాలు సాధించామని, త్వరలో మెరుగైన పారిశుధ్యంకు స్పెషల్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తామన్నారు. కార్మికుల సమస్యలను నేరుగా తన దష్టికి తీసుకురావచ్చన్నారు. డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ కార్మికులు నగరంలోని పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్న షుమారు 62 రకాల వైద్య పరీక్షలు, చికిత్సలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐటిసి బంగారు భవిష్యత్ సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ గౌరీనాయుడు మాట్లాడుతూ 18 నుండి 30 ఏళ్లలోపు, 8వ తరగతి పాస్ అయి, నిరుద్యోగులుగా ఉన్న కార్మికుల పిల్లలకు వత్తి శిక్షణ అందించి, ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలు అందించేందుకు తోడ్పాటు ఇస్తామన్నారు. కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ పిఆర్ఓ మాధవ్, శానిటరీ సూపర్వైజర్ సోమశేఖర్, ఐటిసి నుండి సురేష్, నిరంజన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వరద బాధితులకు భాష్యం రూ.1.25 కోట్ల విరాళం

ప్రజాశక్తి-గుంటూరు



తెలంగాణ సిఎంకు చెక్కును అందజేస్తున్న బాష్యం రామకృష్ణ తదితరులు

ఇటీవల తెలంగాణలో సంభ 'వించిన వరదల కారణంగా సర్వం కోల్పోయిన వరద బాధితులను ఆదుకునేందుకు భాష్యం విద్యా సంస్థలు రూ.1.25 కోట్లు అంద చేశాయి. ఈ మొత్తాన్ని శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా భాష్యం విద్యా సంస్థలను సిఎం అభినందించారు. కార్యక్రమంలో భాష్యం హైద రాబాద్ సిఇఒ చైతన్య, జెట్టి కుసుమకుమార్ పాల్గొన్నారు.